సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 24-8-2017

ఆలోచన మారాలి.. మరుగుదొడ్లు నిర్మించాలి

- అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయి
- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

-సాక్షి, కొత్తగూడెం

2లో



జ్యోతిప్రజ్వలన చేసి అవగాహన సదస్సును ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



సంచార పశు వైద్యశాల వాహనం

ఆదిలోనే హంసపాదు

- 'సంచారానికి' పశువైద్యుల కొరత
- రిటైర్డ్ డాక్టర్ల కోసం వెదుకులాట
- నియోజకవర్గానికి ఒక ఆస్పత్రి మంజూరు
- మూగజీవాలకు ఇక ఇంటి ముంగిటే వైద్యం

చుంచుపల్లి: మారుమూల గ్రామాల్లో సైతం వైద్యం అందక మూగ జీవాలు మృత్యువాత పడకూడదనే సంకల్పంతో ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న సంచార పశువైద్యశాలల పథకానికి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలినట్టయింది. అటు ప్రభుత్వానికి, ఇటు పశుసంవర్ధక శాఖకు ముందుచూపు లేకపోవడంతో ఈ పథకం నిర్ణీత సమయంలో ప్రారంభానికి నోచుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. సంచార పశువైద్యశాలల్లో ఇప్పటి వరకు సిబ్బందిని నియమించకపోవడం ఆ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రస్తుతం ఉన్న పశువుల ఆస్పత్రుల్లో సరైన సిబ్బంది లేక వైద్య సేవలు అరకొరగానే అందుతున్నాయి. ఈ తరుణంలో


మిగతా 2వ పేజీలో▶

అర్హులకు మొండిచెయ్యే!

జెన్‌కోలో 'అడ్డగోలు' నియామకాలు..

- దొడ్డి దారిన అనర్హులకు జేపీఏ కొలువులు
- కోర్టు ఆదేశాలను బేఖాతర్ చేసిన అధికారులు
- ఆర్టీఐ ఇచ్చిన సమాచారంతో వెలుగుచూసిన నిజాలు

కాంట్రాక్ట్ కార్మికుడి నుంచి సర్టిఫికెట్లు తీసుకున్నట్లు జెన్‌కో డైరెక్టర్ తెలిపిన లేఖ


Srinivas
M.R. Tagore
N.M. Krishnaiah
ADVOCATES

To

The General Manager/
A.P.Genco,
Vidyut Soudha,
HYDERABAD.

పాల్వంచ: జెన్‌కో సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న అనేక మందికి అన్యాయం జరుగుతున్నట్లు తేటతెల్లం అవుతోంది. నాడు కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేసిన చాలా మంది కోర్టు కంటెమ్ట్‌లో ఉన్నా పట్టించుకోకుండా వారికి దక్కాల్సిన ఉద్యోగాలను పక్కదోవ పట్టించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉద్యోగ భర్తీ(విలీనం)లో కూడా అర్హులైన కాంట్రాక్ట్ కార్మికులకు కాకుండా పక్కదోవన చాలా మందికి చోటు కల్పించారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల తీరు వల్ల కార్మికులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులకు దారి తీసున్నాయి. అయితే 2013లో భర్తీ చేసిన రిక్రూట్‌మెంట్‌లో కోర్టు కంటెమ్ట్ లిస్ట్‌లో పెండింగ్‌లో ఉన్న వారికి న్యాయం చేస్తామని తెలిపిన యాజమాన్యం భర్తీ చేసే క్రమంలో అనర్హులకు చోటు కల్పించి, అర్హులకు మొండి చేయి చూపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యోగాలు ఇచ్చిన తీరుపై సమాచార హక్కు చట్టం ద్వారా తీసుకున్న వివరాల్లో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కొందరికి వారే అన్యాయం చేసినట్లు స్పష్టమవుతోంది.

గతంలో కేటీపీఎస్ కర్మాగారంలోని వివిధ విభాగాల్లో పనిచేసిన కాంట్రాక్ట్ కార్మికులు తమకు ఉద్యోగాలు కల్పించాలని కోర్టును ఆశ్రయించారు. 1999 నోటిఫికేషన్‌కు సంబంధించి డబ్ల్యూపీ నంబర్ 23439 /99 సీసీ నంబర్ 1527/2001 కేసుల్లో ఉన్న వారికి 2011లో జేపీఏ(జూనియర్ ప్లాంట్ అటెండెంట్) నోటిఫికేషన్ ఇచ్చి 2013లో

మిగతా 2వ పేజీలో▶

8లో మినీ FOCUS



'సాక్షి' ఫొటో జర్నలిస్టుకు అవార్డుల పంట 16లో

ఆదిలోనే హంసపాదు



వాహనంలో అత్యాధునిక సదుపాయాలు

జిల్లాలోని పశు సంపద:	14,67,126
పశువులు:	2,32,745
గేదెలు:	1,92,376
గొర్రెలు:	1,04,288
మేకలు:	2,25,171
కోళ్లు:	7,12,546

▶మొదటి పేజీ తరువాయి

మూగజీవాల చెంతకే పశువైద్యం అంటూ సంచార పశువైద్యశాలల ఏర్పాటుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈ పథకాన్ని ఈనెల 11వ తేదీనే జిల్లా వ్యాప్తంగా ప్రారంభించాల్సి ఉండగా.. సిబ్బంది, మందుల కొరతతో వాయిదా వేసినట్లు ప్రకటించింది.

జిల్లాకు ఐదు వైద్యశాలలు..

నియోజకవర్గానికి ఒకటి చొప్పున జిల్లాలో ఐదు సంచార వైద్యశాలలు మంజూరయ్యా యి. ఇందులో పనిచేసేందుకు వైద్యులు, సిబ్బంది కావాలని పశుసంవర్ధక శాఖ అధి కారులు దరఖాస్తులను ఆహ్వానించగా సరైన స్పందన రాలేదు. ఐదు సంచార పశువైద్యశాలలతో పాటు, ఖాళీగా ఉన్న 13 గ్రామీణ పశువైద్యుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరగా ఐదుగురు మాత్రమే అప్లికేషన్ పెట్టారని ఆ శాఖ అధికారులు చెపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 101 పోస్టులకు గాను 29 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు ఇటీవల వెల్లడించారు. దీంతో ఇప్పటికే ఉద్యోగ విరమణ పొందిన వారిని తీసుకోవాలని భావిస్తున్న అధికారులు అందుకోసం వెదుకులాట ప్రారంభించారు. అయితే రిటైర్డ్ ఉద్యోగులు సైతం సంచార పశువైద్యశాలల్లో పని చేసేందుకు ముందుకు రావడం లేదని సమాచారం. సిబ్బంది కొరతతో తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ.. మరో వారం రోజుల్లో సంచార పశువైద్యశాలలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

టోల్ ఫ్రీ నంబర్ 1962కు ఫోన్ చేస్తే వైద్యసేవలు..

ప్రభుత్వం పశువుల వద్దకే వైద్యం లక్ష్యంతో త్వరలో అందుబాటులోకి తేనున్న సంచార వాహనంలో ఒక పశువైద్యుడు, కాంపౌండర్, అటెండర్ అందుబాటులో ఉంటారు. 24 గంటలూ సేవలందించే ఈ వాహనాన్ని 1962 గా పిలువనున్నారు. ఈ వాహనంలో అత్యాధునిక వైద్య పరికరాలతో పాటు ఆక్సిజన్ సిలిండర్, ప్రాథమిక చికిత్సకు అవసరమయ్యే ఎక్విప్‌మెంట్లు ఉంటాయి. 1962 నంబర్‌కు ఫోన్ చేయగానే సిబ్బంది అక్కడికి చేరుకుని వైద్యసేవలు అందిస్తారు. జిల్లాకు మంజూరైన వాహనాలను కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గ కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతారు.

గ్రామీణ పశు వైద్యశాలల్లోనూ కొరతే..

జిల్లాలోని 23 మండలాల్లో చిన్న, పెద్ద, గ్రామీ ణ పశువైద్యశాలలు మొత్తం 80 ఉన్నాయి. ఈ ఆస్పత్రుల్లోనూ సిబ్బంది కొరత వెంటాడుతోంది. వీటిలో కొత్తగా ఏర్పడిన ఆరు మండలాల్లో పూర్తి స్థాయిలో పశువైద్యులు, సిబ్బంది లేరు. మరో నాలుగు ప్రాంతాలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులలో ఇన్‌చార్జీలే దిక్కు. రెండో కేడర్‌కు చెందిన వెటర్నరీ అసిస్టెంట్లు 28 ఖాళీలుండగా, 7 లైవ్ స్టాక్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ కావాల్సి ఉంది. మూడు వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారుల పోస్టులతో పాటు ఒక జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పోస్టు ఖాళీగా ఉంది. ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు 12 ఖాళీగానే దర్శనమిస్తున్నాయి.

వైద్యులు దొరకడం లేదు



జిల్లాలోని పశు వైద్యశాలల్లో సిబ్బంది కొరత ఉన్నమాట వాస్తవమే. ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న సంచార పశువైద్యశాలలో పనిచేసేందుకు వైద్యులు దొరకడం లేదు. ఈ సమస్య జిల్లాలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. ఉద్యోగ విరమణ పొందిన వారి కోసం వెదుకుతున్నాం. వారు 24 గంటలు పని చేయడానికి, దూర ప్రాంతాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదు. జిల్లాకు ఐదు సంచార వైద్యశాలలు మంజూరయ్యాయి. వీటిని ఈనెల 11నే ప్రారంభించాల్సి ఉంది. సరైన సిబ్బంది దొరకక ప్రభుత్వం వాయిదా వేసినట్లు సమాచారం. వచ్చే వారంలో అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంది.

– వై వేణుగోపాలరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

అర్హులకు మొండిచెయ్యే !

▶మొదటి పేజీ తరువాయి

ఉద్యోగాలు కల్పించారు. ఈ సమయంలో కోర్టు ఆదేశాలు ఖాతర్ చేయకుండా అధికారులు ప్లాంట్‌తో సంబంధం లేని కొంతమందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలుస్తోంది. కోర్టు కంటెమ్ట్‌లోని అర్హులైన వారికి కాకుండా అనర్హులైన కొంత మందికి ఉద్యోగాలు రావడం విమర్శలకు దారి తీస్తోంది. దీంతో ఇప్పటికీ అర్హులైన వారు తమకు న్యాయం చేయాలని కోర్టులకు చుట్టూ, జెన్‌కో ఉన్నతాధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

అక్రమాల్లో అధికారుల తీరు ఇలా..!

వేములపల్లి వీరస్వామి అనే కాంట్రాక్ట్ కార్మికుడు సమాచార హక్కు చట్టం ప్రకారం వివరాలు సేకరించిన వాటిలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. 2002 ఏప్రిల్ 18 లోపు సర్టిఫికెట్లు బోర్డ్‌కు అందించిన వారికి ఉద్యోగాలు ఇచ్చినట్లు అధికారులు స్పష్టం చేశారు. అయితే ఆ లిస్ట్‌లో ఉన్న మరి కొందరికి ఉద్యోగాలు కల్పించక పోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్లాంట్ అంటేనే తెలియని కొందరికి, కోర్ట్ కంటెమ్ట్ లేని వారికి, ఇంటర్వ్యూతో సంబంధం లేని బయటి వ్యక్తులకు, కనీస విద్యార్హత లేని వారికి సైతం ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతేగాక నకిలీ సర్టిఫికెట్లు సమర్పించిన వారు సైతం దర్జాగా ఉద్యోగాలు చేస్తున్నారని సమాచారం.

కోర్ట్ కంటెమ్ట్‌లో ఉన్న నాకు ఉద్యోగం ఇవ్వలేదు

కేటీపీఎస్ 5వ దశలో 1996 నుంచి 2001 వరకు కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేశా. కోర్టు కంటెమ్ట్ ద్వారా ఉద్యోగం రావాల్సి ఉన్నా జెన్‌కో డైరెక్టర్ స్థాయి అధికారులే నాకు ఉద్యోగం రాకుండా అడ్డుపడ్డారు. 1999లో నాకు ఉద్యోగం రావాల్సి ఉండగా ఇవ్వలేదు. దీంతో 2011 జెపీఏ నోటిఫికేషన్ సమయంలో కోర్టు కంటెమ్ట్ కేసులో ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించి మిగిలిన పోస్ట్‌లను రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేస్తామన్నారు. కానీ అప్పుడు కూడా నాకు ఉద్యోగం ఇవ్వకుండా మోసం చేశారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్, విద్యుత్ శాఖా మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాను.

–వేములపల్లి వీరస్వామి, పాల్వంచ



మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి..

సెల్ఫీ తీసి పంపించండి..

రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి. మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి వాట్సాప్ చేయండి. మీ పేరు, చిరునామా కూడా పంపండి. ఎంపిక చేసిన ఫొటోలను ఆదివారం సంచికలో ప్రచురిస్తాం.

వాట్సాప్ నంబర్ : 96034 62549

ఆలోచన మారాలి.. మరుగుదొడ్లు నిర్మించాలి

సాక్షి, కొత్తగూడెం:



సదస్సులో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత

ప్రజలు ఆలోచనా విధానాన్ని మార్చుకుని మరుగుదొడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టాలని, ఇది కేవలం ప్రగతి లక్ష్యంగానే కాకుండా అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అన్నారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. స్వచ్ఛభారత్ కింద చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణాల ప్రగతిపై జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం క్లబ్‌లో ఒక రోజు జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సదస్సును జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ.. మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రజలను అధికారులు ప్రోత్సహించాలని, నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందజేస్తామని చెప్పారు. గతంలో 104 గ్రామాలలో స్వచ్ఛభారత్, 101 గ్రామాలలో ఈజీఎస్ కింద మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టగా ప్రస్తుతం 205 గ్రామ పంచాయతీల్లోనూ స్వచ్ఛభారత్ కిందే మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం రూ.130 కోట్లు ఈ పథకం కింద కేటాయించగా, మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టగానే రూ.6 వేలు, నిర్మాణం పూర్తయిన తరువాత మరో రూ.6 వేలు చెల్లిస్తామని పేర్కొన్నారు. గతంలో నిర్మించుకున్న మరుగుదొడ్లకు సైతం రూ.120 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. 2018 అక్టోబర్ నాటికి 100 శాతం లక్ష్యాలను సాధించేందుకు అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కోరారు. జెడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాల్లో జిల్లా 18వ స్థానంలో ఉండటం శోచనీయమని, సామాజిక బాధ్యతగా గుర్తెరిగి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్ల నిర్మించుకోవాలని అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి అన్నారు. తొలుత పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మరుగుదొడ్ల ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాంకిషన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జగత్‌కుమార్ రెడ్డి, స్వచ్ఛభారత్ మిషన్ కన్సల్టెంట్స్ శరత్, రవి, తరుణ్, పాల్వంచ, కొత్తగూడెం జెడ్పీటీసీ సభ్యులు బరపటి వాసుదేవరావు, గిడ్ల పరంజ్యోతిరావు, జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పునర్జన్మ.. ప్రాణం తీసింది..

అశ్వారావుపేట: ప్రసవం.. మహిళకు పునర్జన్మలాంటిదని అంటుంటారు. ఆ పునర్జన్మే మరో ప్రాణికి జన్మనిస్తుంది. విషమిస్తే.. తల్లీ బిడ్డను పొట్టన పెట్టుకుంటుంది. ఇదే సంఘటన బుధవారం జరిగింది. మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన బొంతు కృష్ణవేణి (22)కి బుధవారం తెలవారుజామున పురిటి నొప్పులు రావడంతో 108 ద్వారా అశ్వారావుపేటలోని డాక్టర్ బాబూరావు ఆస్పత్రికి తీసుకువచ్చారు. పరిశీలించిన వైద్యుడు బాబూరావు పరిస్థితి విషమంగా ఉందని.. పెద్దాసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. అంబులెన్స్ ద్వారా సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన సిబ్బంది అంబులెన్స్‌లోనే తల్లీ, బిడ్డా మరణించినట్లు నిర్ధారించి వెనక్కు పంపేశారు.

గరిష్టస్థాయికి చేరిన కిన్నెరసాని

పాల్వంచరూరల్: కిన్నెరసాని నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరింది. 407 అడుగుల నీటినిల్వ సామర్థ్యం కలిగిన ఈ రిజర్వాయర్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎగువనుంచి వరదనీరు వచ్చి చేరడంతో పాటు బుధవారం సాయంత్రం కురిసిన వర్షంతో 406.60 అడుగులకు నీటిమట్టం పెరిగింది. ఇన్‌ఫ్లో ఇలాగే ఉంటే గురువారం తెల్లవారు జాము వరకు నీటిమట్టం 407 అడుగులకు పెరిగే అవకాశం ఉందని డ్యామ్‌సైడ్ ఇంజనీర్ తెలిపారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 1000 క్యూసెక్కులు ఉందన్నారు. అయితే 407 అడుగుల వరకు నీటిని నిల్వచేసిన తర్వాత అంతకంటే ఎక్కువ నీటిమట్టం పెరిగితే గురువారం గేట్లు ఎత్తి నీటిని గోదావరిలోకి విడుదల చేస్తామని చెప్పారు.

గురుకులమా..! క్షేమమా..?!

జూలై 23వ తేదీ, అర్థరాత్రి. ఖమ్మంలోని జ్యోతిరావుపూలే బీసీ బాలికల పాఠశాల. కడుపు నొప్పి, వాంతులు.. విరేచనాలతో 42మంది పిల్లలు అస్వస్థులయ్యారు. స్నాక్స్‌గా పెట్టిన అటుకుల కారణంగానే ఇలా జరిగింది. ఆ రోజున, ఆ సమయంలో అక్కడ ప్రిన్సిపాల్ అందుబాటులో లేరు.

ఆగస్టు 2వ తేదీ, రాత్రి నుంచి ఉదయం వరకు. ఏన్కూరులోని కస్తూర్బా గాంధీ విద్యాలయం. వాంతులు.. విరేచనాలతో 12మంది పిల్లలు అస్వస్థులయ్యారు. కొత్త బియ్యంతో వండిన భోజనం తిన్న కారణంగానే ఆ పిల్లలంతా ఇలా అస్వస్థులయ్యారు.

ఆగస్టు 23వ తేదీ, ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు. అశ్వారావుపేటలోని మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల. బూస్ట్ కలిపిన పాలు తాగిన కొద్దిసేపటికే పిల్లలు ఒకరొక్కరుగా అస్వస్థులయ్యారు. మధ్యాహ్నానికి మొత్తం 21మంది ఆస్పత్రిపాలయ్యారు.

అశ్వారావుపేట:

అశ్వారావుపేటలోని మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే బీసీ బాలికల గురుకులం విద్యార్థినులు బుధవారం ఉదయం తీవ్రంగా అస్వస్థులయ్యారు.

ఏం జరిగింది..?

రోజులాగానే ఉదయం వేళ, పిల్లలందరికీ బూస్ట్ కలిపిన పాలను వంట మనుషులు అందించారు. కొద్దిసేపటి తరువాత.. 7.30 గంటల సమయంలో కొందరు పిల్లలకు ఒకరొక్కరిగా.. ఆకస్మికంగా ఊపిరి అందలేదు. చేతులు వణికాయి. వేళ్లు ముడుచుకుపోయాయి. చూస్తుండగానే నిమిషాల వ్యవధిలోనే 13 మంది పిల్లలు కుప్పకూలిపోయారు. తమకు ఏమైందోనన్న భయాందోళనతో కొందరు ఏడ్చేశారు. పాఠశాల స్టాఫ్ నర్స్ ఉష, వార్డెన్ ఖతీజా, ఏటీపీ లావణ్య వెంటనే వారిని సమీపంలోగల కార్తికేయ ఆస్పత్రిలో చేర్చారు. వీరిని ఇక్కడ చేర్పిస్తుండగానే.. అక్కడ పాఠశాలలో వీరిలాగానే మరో ఎనిమిది మంది పిల్లలు కూడా అస్వస్థతతో పడిపోయారు. వారిని కూడా ఇదే ఆస్పత్రిలో చేర్చారు. ఈ పిల్లల సంఖ్య 21కి చేరింది. వీరంతా 5,6,7 తరగతుల పిల్లలు.

సిబ్బందేం చేశారు?

అస్వస్థులైన పిల్లలంతా చిన్నవాళ్లే. ప్రిన్సిపాల్ లేరు. డిప్యూటీ వార్డెన్, ఇతర సిబ్బందికి (వీరంతా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు) ఏం చేయాలో పాలుపోలేదు. వారంతా కొత్తగా వచ్చారు. ఒకవైపు.. పిల్లల ఏడుపు. మరోవైపు.. ప్రిన్సిపాల్ లేరు. ఏం చేయాలో.. ఎలా చేయాలో పాలుపోవడం లేదు. లోన వణుకు. కాళ్లూచేతులు ఆడడం లేదు. తమలో తాము చర్చించుకున్నారు. పిల్లలందరినీ దగ్గరలోని కార్తికేయ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు పరీక్షించారు. ప్రమాదమేమీ లేదని చెప్పారు. అప్పటి దాకా భయంతో బిగుసుకుపోయిన ఆ సిబ్బందికి కొంత ఊరట దొరికింది. 'హమ్మయ్య' అనుకుంటూ హాయిగా ఊపిరి పీల్చుకున్నారు. కొద్దిసేపటికే తహసీల్దార్ యలవర్తి వెంకటేశ్వర్లు వచ్చారు. అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు వివరించారు. పాలు, బూస్ట్ ప్యాకెట్లను పరీక్ష కోసం ప్రయోగశాలకు పంపేందుకని స్వాధీనపర్చుకున్నారు.

అదే గురుకులం..
అదే నిర్లక్ష్యం..
వేర్వేరు ప్రదేశాలు..
వేర్వేరు పిల్లలు..
ఒక్కటే ప్రశ్న..
ఒక్కటే సందేహం..
గురుకులమా..!
క్షేమమా..?!

ప్రిన్సిపాల్ ఏమంటున్నారు?

అసలు అక్కడ ప్రిన్సిపాల్ ఉంటేగా..! ఆ ప్రిన్సిపాల్ పేరు కృష్ణవేణి. కొత్తగూడెంలోని తన ఇంటిలో ఉన్నారు. పిల్లలకు ఇలా జరిగిందని తెలియగానే లంకపల్లి పాఠశాల నుంచి ఓ వ్యక్తిని పంపించి, పాఠశాలలో.. ఆస్పత్రిలో ఏం జరుగుతోందో తెలుసుకున్నారు. పాఠశాలకుగానీ, ఆస్పత్రికిగానీ రాలేదు. పిల్లలు ఆస్పత్రిపాలయ్యారన్న సమాచారం అందిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు బయల్దేరారు. ప్రిన్సిపాల్ పంపిన మనిషి ఈ వార్తను ఆమెకు చేరవేశారు. 'ఎమ్మెల్యే గారే వస్తున్నప్పుడు.. నేను వెళ్లకపోతే బాగుండదేమో!' అనుకున్నట్టున్నారు. వెంటనే బయల్దేరి, మధ్యాహ్నానికి అశ్వారావుపేట చేరుకున్నారు.

కుళ్లిపోయిన కూరగాయలు

ఆస్పత్రి నుంచి పాఠశాలకు వెళ్లిన తహసీల్దార్‌కు అక్కడ కుళ్లిపోయిన కూరగాయలు కనిపించాయి. "కుళ్లిన కూరగాయలను కాంట్రాక్టర్ సరఫరా చేస్తుంటే మీరెందుకు తీసుకుంటున్నారు? వద్దని ఎందుకు చెప్పలేదు?" అని, అక్కడి సిబ్బందిని ప్రశ్నించారు. వారి నుంచి సమాధానం లేదు. "రోజూ ఇలాంటి (కుళ్లిన ఆ కూరగాయలను చూపిస్తూ) వాటితోనే వండుతున్నాం" అని చెప్పారు. తహసీల్దార్ అవాక్కయ్యారు. "విజయ పాలు వాడాలన్నది నిబంధన. మీరిక్కడ వేరే ప్రైవేట్ కంపెనీ పాలు, అవి కూడా వెన్న తీసిన.. తక్కువ రకం పాలు వాడుతున్నారు. ఎందుకు?" అని ప్రశ్నించారు. దీనికి కూడా ఆ సిబ్బంది మౌనమే సమాధానమైంది.

కలుషిత ఆహారమే కారణం

కలుషిత ఆహారం కారణంగానే ఈ పిల్లలు అస్వస్థులయ్యారని డీఎంహెచ్‌ఓ డాక్టర్ దయానంద స్వామి చెప్పారు. ఆస్పత్రిలో ఆ చిన్నారులను పరీక్షించారు. పిల్లలకు ప్రస్తుతానికి ఎలాంటి ప్రమాదం లేదని విలేకరులతో చెప్పారు. తాజా కూరగాయలతో వంట చేయాలని, వంట గదిని.. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. "కలుషిత ఆహారంతోనే అస్వస్థులయ్యారు" అని చెప్పారు.



పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

ప్రిన్సిపాల్ గారూ..! మీకు ఉద్యోగమెందుకు..?

ఆస్పత్రిలో చేరిన పిల్లలను ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఆ తరువాత పాఠశాలకు వెళ్లారు. అప్పటికే అక్కడికి చేరుకున్న ప్రిన్సిపాల్ క్రిష్ణవేణిపై ఉగ్రులయ్యారు. "మీ పిల్లలైతే ఇలాగే చేస్తారా..? ఏమాత్రం బాధ్యత లేని మీకు ఉద్యోగమెందుకు? ఇక్కడ ఇంతమంది పిల్లలు ఆస్పత్రిలో చేరితే.. తీరిగ్గా ఇప్పుడు (మధ్యాహ్నం) వస్తారా..? పసిపిల్లలకు నాణ్యమైన ఆహారం అందించకుండా ఆస్పత్రిపాలు చేస్తారా..?" అని గట్టిగా నిలదీశారు. ఆమె ఏమీ సమాధానమివ్వకుండా మౌనందాల్చారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వార్డెన్ ఖతీజాను ఆదేశించారు. ఈ గురుకుల పాఠశాల నిర్వహణ తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని విలేకరులతో చెప్పారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పిల్లలు


70 తులాల బంగారం, ఐదు కేజీల వెండి చోరీ

ఖమ్మంఅర్బన్: నగరంలోని శ్రీరామ్ హిల్స్ కాలనీలో దొంగలు పడ్డారు. తాళం వేసిన నున్నా రాధాక్రిష్ణ అనే ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో చోరీ చేశారు. ఆయన తెలిపిన వివరాలు.. వరంగల్ జిల్లా నర్సంపేటలో పీడీగా పనిచేస్తున్న రాధాక్రిష్ణ సోమవారం విధులకు వెళ్లారు. ఆయన భార్య జయప్రద, తన తల్లి కర్మకాండలు గురువారం ఉండటంతో ఇంటికి తాళం వేసి కొత్తగూడెం వెళ్లారు. వీరి కూతురు వివాహం ఇటీవలనే జరిగింది. కూతురికి, తమకు చెందిన 70 తులాల బంగారాన్ని, ఐదు కేజీలకు పైగా వెండిని బ్యాంక్ లాకర్ నుంచి తీసుకొచ్చి ఇంటిలోని బీరువాలో దాచారు. అందులో 30వేలపైగా నగదు కూడా ఉంది. ఇంట్లో చోరీ జరిగిందంటూ బుధవారం ఉదయం పనిమనిషి ఫోన్ చేసి చెప్పింది. వారు వెంటనే ఇంటికి చేరుకున్నారు.



చోరీ జరిగిన తీరును పరిశీలిస్తున్న పోలీసులు

పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ ఎప్పుడు (సోమవారం రాత్రా? మంగళవారం రాత్రా?) జరిగిందో తెలియదు. ఇంటి తాళం పగలగొట్టి ఉంది. బీరువాలో దాచిన 70 తులాల బంగారం, ఐదు కేజీలకు పైగా వెండి, రూ.30వేల పైగా ఉన్న నగదు కనిపించలేదు. ఆ ఇంటిని ఎస్ఐ మొగిలి పరిశీలించారు. వేలి ముద్రలను



బీరువాలోని దుస్తులు, వస్తువులను చిందరవందరంగా పడేసిన దృశ్యం

క్లూస్ టీం సేకరించింది.

ఇదే కాలనీలో సోమవారం రాత్రి మరో ఇంట్లో కూడా చోరీ జరిగిందని, రాధాక్రిష్ణ ఇంటిలో కూడా అదే రాత్రి ఉంటుందని స్థానికులు అంటున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాల బస్సు ఢీకొని మోటార్ సైకిలిస్ట్ మృతి

కొణిజర్ల(వైరా): ప్రయివేట్ కళాశాల బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహన చోదకుడు మృతి చెందాడు. కొణిజర్లలో బుధవారం సాయంత్రం ఇది జరిగింది. ఎస్ఐ రాసూరి కృష్ణ తెలిపిన వివరాలు.. మండలంలోని బొట్లకుంటకు చెందిన గుగులోత్ సైదులు(25) స్థానికంగా ఓ రైతు వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం సాయంత్రం 4.00 గంటల సమయంలో తన యజమానికి చెందిన ద్విచక్ర వాహనంపై కొణిజర్ల సాగర్ కాల్వ వైపు వెళుతున్నాడు. తనికెళ్ల నుంచి కొణిజర్ల వైపు వస్తున్న తనికెళ్లలోని ప్రయివేట్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు.. అతడిని ఢీకొంది. రోడ్డుకు తల గుద్దుకుని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతడికి భార్య, కూతురు ఉన్నారు.

తప్పిన ముప్పు

కళాశాల బస్సు డ్రైవర్ సడన్ బ్రేకులు వేయడంతో అది (బస్సు) రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. అక్కడే పెద్ద గుంత ఉంది. రోడ్డు పక్కనున్న మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు బస్సు తగిలి ఆగింది. ఆ పైప్‌లైన్ లేకపోతే.. రోడ్డు పక్కనున్న గుంతలో బస్సు పడిపోయేంది. అదే జరిగితే.. పెద్ద ముప్పే ఉండేది. ప్రమాద సమయంలో బస్సులో 36 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఆ విద్యార్థులు భయంతో వణుకుతూ కిందకు దిగారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గుగులోత్ సైదులు మృతదేహం

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం
34.2°/21.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బొరుసు బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3, రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 5 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



భద్రాద్రి సమాచారం

తెల్లవారుఝామున 4.30 దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00 వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30 వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00 గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	--	--
పెసలు	4,700	3,000
కందులు	4,350	4,000
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	--	--
ఎండుమిర్చి	5,400	2,000
మిర్చి తాలు	1,500	1,000
పత్తి	4,975	4,300

–ఖమ్మం, వ్యవసాయం



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	141	165

పాడి-పంట

అధిక తేమతో చేనుకు చేటు

జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు సూచనలు





వర్షంపడి అధిక తేమతో ఉన్న పత్తి

ఖమ్మంవ్యవసాయం: అధిక వర్షాలు, తేమతో పంటలకు నష్టం జరగనుంది. పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలపై తీవ్ర ప్రభావం పడనుంది. రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులను జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.శ్రీనివాస రావు(99896 23813) వివరించారు. ఆ సూచనలు ఇలా..

పత్తి..

- చేనులో నీరు నిల్వ ఉండకుండా కాల్వలను ఏర్పాటు చేసుకోవాలి.
- వర్షాలు తగ్గిన వెంటనే వీలైనంత త్వరగా భూమిలో తేమను తగ్గించుకోడానికి అంతరసేద్యం చేయాలి.
- కలుపు నివారణకు విత్తిన 45–60 రోజుల పైరులో ఎకరాకు 400 మి.లీ క్విజల్ పాప్ ఇథైల్, పైరిథయోబాక్ సోడియం 250 మి.లీ కలిపి పిచికారీ చేసుకోవాలి.
- వర్షాలు తగ్గిన వెంటనే బురద పదునులో ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి.
- వేరుకుళ్లు తెగులు ఆశిస్తే 3 గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా ఒక గ్రామ్ కార్బాండిజమ్ లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్లలో తడపాలి.

మొక్కజొన్న..

- ఈపైరు అధిక తేమను తట్టుకోలేదు. సాధ్యమైనంత త్వరగా అంతరకృషి చేయాలి.
- ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువును మొక్కల మొదళ్ల దగ్గర వేసుకోవాలి.
- కలుపు నివారణకు టిమ్‌బాట్రియన్(లాడిస్)ను ఎకరాకు 115 మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- కాండం తొలిచే పురుగు ఉంటే కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరానికి 3 కిలోలు ఆకుసుడుల్లో వేయాలి.

పెసర, మినుము..

- పైర్లకు పేనుబంక, లద్దెపురుగు ఆశించే అవకాశముంది.
- ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా మోనోక్రొటోఫాస్ 1.6 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- కలుపు ఎక్కువగా ఉండి అంతరసేద్యం కానప్పుడు 200 మి.లీ ఇమజిథాఫిర్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- ఈ మందు వాడినప్పుడు పైరు పెరుగుదల తాత్కాలికంగా వారం ఆగుతుంది.
- ఆకుమచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మిరప..

- పంటలో నిలిచిన నీటిని వెంటనే కాల్వల ద్వారా తొలగించాలి.
- నారుకుళ్లు తెగులు ఆశిస్తే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.
- మూడు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా రెండు గ్రాముల రిడోమిల్ లీటరు నీటికి కలిపి వారంలో రెండు, మూడు సార్లు తడపాలి.



మొక్కజొన్న చేలో నిల్వ ఉన్న నీరు




మిరప తోటలో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న రైతు

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు



చుంచుపల్లి మండలం పెనగడప గ్రామం శ్రీనగర్ కాలనీ నుంచి ములుగుగూడెం వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు అస్తవ్యస్తంగా మారింది. దీంతో ఆ రోడ్డు రాకపోకలు సాగించే వీలు లేక పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

–వి.రమేష్‌బాబు, శ్రీనగర్ కాలనీ

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9949702944

భర్తీకానున్న ఖాళీలు

విద్యుత్‌శాఖలో 108 మందికి ఉద్యోగావకాశాలు

కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సిబ్బంది కొరతను తీర్చేందుకు ప్రభుత్వం త్వరలో ఖాళీలను భర్తీ చేయనుంది. ప్రస్తుతం ఉన్న ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పిస్తూ.. ఏర్పడిన ఖాళీల్లో నియామకాలను చేపట్టనుంది. దీని వల్ల దాదాపు 108మందికి ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది.

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధలోని ప్రస్తుతం ఒక డీఈ తోపాటు, ఏడీ, ఏఈలు, ఫోర్‌మెన్‌లు, లెన్‌మెన్‌లు, సీనియర్‌లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ లైన్‌మెన్లు, జూనియర్ లైన్‌మన్లు మొత్తం 190 మంది పనిచేస్తున్నారు. ఇందులో దాదాపు 108మందికి ఉద్యోగన్నతి కల్పించే అవకాశం ఉంది. వారికి స్థానంలో కొత్తవారిని నియమించనున్నారు. దీంతో సబ్‌డివిజన్ పరిధిలోని సిబ్బంది కొంత తగ్గే అవకాశం ఉంది. నియామకాలకు ప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.



కొత్తగూడెం డీఈ కార్యాలయం



ఉద్యోగుల సంఖ్య పెరుగుతుంది..

డివిజన్ పరిధిలో ఉద్యోగులు ఉద్యోగోన్నతులు పొందడంతో ఖాళీ అయ్యే పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. దీంతో 108 మందికి ఉద్యోగం రానుంది. అందుకు అవసరమైన ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసింది. విద్యుత్ శాఖలో ఉద్యోగుల సంఖ్య మరింతగా పెరగనుంది.

–మల్లికార్జున్, ఎస్ఈ, డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్

న్యూస్‌బాక్స్

హోరా హోరీగా క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ పోటీలు

పాల్వంచ: స్థానిక కేటీపీఎస్ థర్మల్ రిక్రియేషన్ క్లబ్‌లో రెండు రోజులుగా సాగుతున్న టీఎస్ జెన్‌కో ఇంటర్ ప్రాజెక్ట్ క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. కారమ్స్‌లో కేటీపీఎస్ ఓఅండ్ఎం ప్రథమ, కేటీపీఎస్ 5,6 దశలు ద్వితీయ, వీఎస్‌ఆర్‌సీ(హైదరాబాద్) జట్లు తృతీయ స్థానాల్లో నిలిచాయి. టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో కేటీపీపీ (భూపాల్‌పల్లి) ప్రథమ, వీఎస్‌ఆర్‌సీ ద్వితీయ, కేటీపీఎస్ ఓఅండ్ఎం తృతీయ స్థానాల్లో నిలిచి సెమీఫైనల్స్‌కు చేరాయి.

కేటీపీఎస్‌లో ఎన్నికల ప్రచారం

పాల్వంచ: వచ్చే నెల 8వ తేదీన విద్యుత్ సంస్థల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు ఉన్న నేపథ్యంలో కార్మిక సంఘాలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. 327 కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కేటీపీఎస్ అంబేడ్కర్ సెంటర్ వద్ద గల కనకదుర్గ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద ఐఎన్‌టీయుసీ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాదం రామకృష్ణారావు ఆధ్వర్యంలో 327 యూనియన్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. టీఎన్‌వీకేఎస్ నాయకులు బొల్లేపల్లి రాంబాబు, కట్టా శ్రీధర్, ఏఐటీయూసీ నాయకులు వి.దుర్గా అశోక్, సల్లం పరమేష్, 327 రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.మజీద్ పాల్గొన్నారు.
టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో ఆ సంఘ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సారయ్య, మధు, కోటేశ్వరర్, కృష్ణమూర్తి, దానయ్య, రాజేష్, శ్రీనివాస రెడ్డి, బాబు, జేమ్స్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణకు 'గూడెం' విద్యార్థులు

కొత్తగూడెంటౌన్: గుజరాత్‌లో గురువారం నుంచి సెప్టెంబర్ 4 వరకు జరగనున్న సాంస్కృతిక సోషల్ సర్వీస్ మిలటరీ యాక్టివిటీలో స్పెషల్ ట్రెనింగ్‌కు లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాలకు చెందిన 13 మందితోపాటు ఉమెన్స్ కాలేజీకి చెందిన ముగ్గురు ఎన్‌సీసీ విద్యార్థులు గుజరాత్‌కు బుధవారం పయనమయ్యారు. గుజరాత్‌లోని రాజకోట్‌లో జరిగే ఎన్‌సీసీ ప్రత్యేక శిక్షణ శిబిరానికి ఉమ్మడి రాష్ట్రాల నుంచి నుంచి 20 మంది ఎంపిక కాగా అందులో భద్రాద్రి జిల్లా నుంచి 16 మంది ఎంపిక కావడం విశేషం. వీరిలో లక్ష్మీదేవిపల్లిలోని శ్రీరామచంద్ర కళాశాల నుంచి 13 మంది, సింగరేణి ఉమెన్స్ కాలేజీ నుంచి ముగ్గురు ఎంపికైనట్లు ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య పేర్కొన్నారు. ఎన్‌సీసీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ, ఎన్‌సీసీ కమాండర్ మల్లిక్, టి.కె.మానవీరనిలు అభినందించారు.


ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్లు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని జీకేఓసీలో పర్యావరణ స్థితిగతులను బుధవారం సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ భాస్కర్ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ చంద్రశేఖర్ పరిశీలించారు. ఈనెల 28న పార్లమెంట్ సభ్యులు కొత్తగూడెం ఏరియాను సందర్శించనున్న నేపథ్యంలో ఏరియాలో పర్యావరణాన్ని సమీక్షించేందుకు పర్యటించారు. అనంతరం ఓసీలో బొగ్గుతీసిన ప్రాంతాల్లో చెట్ల పెంపకాన్ని పర్యవేక్షించారు. జీకేఓసీలో బొగ్గు ఉత్పత్తి పక్రియ గురించి ఏరియా జీఎం రమణమూర్తిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎం పీపీ ఆంతోనిరాజ, జీఎం సేఫ్టీ వసంతరావు, ఎస్ఓటు టూ జీఎం శాలెంరాజు, పీఓ ఆర్ నారాయణరావు పాల్గొననున్నారు.



ఓబీ ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న సింగరేణి డైరెక్టర్లు

కుళ్లిన గుడ్లే పౌష్టికాహారమా...?



కొత్తగూడెంఅర్బన్: చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ సెంటర్లను ఏర్పాటు చేశారు. అయితే అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుకు భిన్నంగా జరుగుతోంది. ఆరోగ్యానికి ఉపయోగపడే ఆహారానికి బదులుగా.. పాడు చేసేటువంటివి అందిస్తున్నారు. స్థానిక లక్ష్మీదేవిపల్లి మండలం గౌండ్ల రామవరంలోని అంగన్‌వాడీ సెంటర్‌కు బుధవారం కుళ్లిన కొడి గుడ్లు సరఫరా సరఫరా అయ్యాయి.
ఆ కొడిగుడ్లను స్థానిక పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేశారు. వాటిని ఇళ్లకు తీసుకెళ్లి గమనిస్తే అవి కుల్లిపోయి, పురుగులుపడి ఉండడం చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. కుళ్లిన గుడ్ల సరఫరా చేయడంపై అసహనం వ్యక్తం చేశారు.

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

జూలూరుపాడు: జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జూలూరుపాడులో పార్టీ సీనియర్ నాయకులు చింతా స్వరాజ్‌రావు నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లెందు, మణుగూరు, పినపాక, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వారావుపేట ప్రాంతాల్లో అత్యధికంగా గిరిజనులు ఉన్నారని, వీరికి సరైన వైద్యసేవలు అందక మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు ఒక వైపు చనిపోతున్నా వారికి వైద్యసేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో ప్లేట్‌లెట్స్, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేసేందుకు కావల్సిన యంత్రపరికరాలు లేకపోవడం దారుణమన్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక, నకిలీ విత్తనాలతో పంట దిగుబడి తగ్గిపోయి అప్పుల ఊబిలో కూరకపోయిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చింతా స్వరాజ్‌రావు, దేవినేని జనార్ధన్‌రావు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి

పాల్వంచ: పర్యావరణానికి హానీ తలపెట్టని మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలని మానస అకాడమీ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ టి.ప్రభుకుమార్ అన్నారు. బుధవారం స్థానిక పాఠశాలల్లో మట్టి వినాయక వినాయక విగ్రహాలపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుకుమార్ మాట్లాడారు. ఈనెల 24, 25 తేదీల్లో భజన మందిర గ్రౌండ్‌లో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.కృష్ణ, హెచ్‌ఎం ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డీజీఎంకు సన్మానం

సూపర్‌బజార్ (కొత్తగూడెం): సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం ఏరియా డీజీఎం పర్సనల్‌గా బాధ్యతలు చేపట్టిన డి.సాల్మన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కె.మధుబాబు, మనీష్ విక్టర్, వజ్రమ్మ, పొనుగంటి అంకుష్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కూడా డీజీఎంను సన్మానించారు.

లారీడ్రైవర్‌కు ఏడాది జైలు

కొత్తగూడెంలీగల్: అతివేగం, అజాగ్రత్తతో లారీ నడిపిన ఒక వ్యక్తి మరణానికి కారణమైన డ్రైవర్ వర్ణ శ్రీనుకు బుధవారం కొత్తగూడెం తృతీయ అదనపు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఏడాది జైలుశిక్ష విధించారు. 2014 సంవత్సరంలో పాల్వంచ మండలం కిన్నెరసాని – పాల్వంచ రహదారిలో ఈ ప్రమాద సంఘటన నెలకొనడంతో పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కోర్టులో విచారణ కొనసాగింది. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి సునితారాణి బుధవారం తీర్పును వెలువరించారు.

దొంగతనం చేశాడు.. గంటల్లోనే దొరికిపోయాడు

గుండాల(పినపాక):

అతడొక దొంగ, చిన్నాచితకా దొంగతనాలకు అల వాటుపడ్డాడు. బోర్ కొట్టిందేమో..! ఒకేసారి పెద్ద దొంగ తనం చేయాలనుకున్నాడు.. చేసేశాడు. ప్చ్.. సీసీ కెమెరాల నిఘా నేత్రాలకు చిక్కాడు.. 24 గంటల్లోపో పోలీసులకు దొరికిపోయాడు.

అతడి పేరు పూనె లక్ష్మినారాయణ. మండలంలోని ముత్తాపురం గ్రామస్తుడు. ఆ గ్రామంలో చిన్న చిన్న దొంగతనాలు చేశాడు. గ్రామస్తులు మందలించి వదిలేశారు. అప్పటి నుంచి ఊరిలో దొంగతనాలు చేయలేదు (బయట చేశాడో లేదో తెలీదు). అతడికి రెండేళ్ల క్రితం వివాహమైంది. ఇద్దరు కుమార్తెలు. అనారోగ్యంతో తండ్రి ఇటీవల మృతిచెందాడు. చాలా రోజుల తర్వాత దొంగతనం.. అది కూడా భారీది చేయాలనుకున్నాడు. ఈ నెల 21వ తేదీ (సోమవారం) రాత్రి 11 గంటల సమయంలో సాయనపల్లి రోడ్డులోగల వైన్ షాపులోకి వెంటిలెటర్ ద్వారా చొరబడ్డాడు. కొంత నగదును దొంగిలించాడు. అదే వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాడు. ఆ నగదును కవరులో పెట్టుకున్నాడు. దగ్గరలోగల రామాలయం సెంటర్‌లో ఆ డబ్బు కవరును దాచిపెట్టాడు. అక్కడే ఉన్న గురుకుల పాఠశాల వద్ద పడుకున్నాడు. మంగళవారం తెల్లవారు జామున బస్కెక్కి ఇల్లందు వెళ్లాడు.

మంగళవారం రాత్రి షాపును మూసివేసేప్పుడు మద్యం అమ్మిన డబ్బును యజమానులు లెక్కించారు. లెక్కలో తేడా రావడంతో సీసీ కెమేరా పుటేజీలను పరిశీలించారు. చోరీ జరిగినట్టుగాగుర్తించారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశా రు. ఎస్సై సురేష్, హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు,కానిస్టేబుల్ నాగరాజు రంగంలోకి దిగారు. సీసీ కెమేరా పుటేజీలను పరిశీలించారు. ఆ దొంగను వెంటనే గుర్తుపట్టారు. లక్ష్మీనారాయణ ఇంటికి అతడిని అరెస్ట్ చేశారు. దొంగతనం చేసినట్టుగా అతడు ఒప్పుకున్నాడు. అతని నుంచి నగదు స్వాధీనపర్చుకున్నారు.

ఇంటి నుంచి, రామాలయం వద్ద దాచిన డబ్బు కవరును కూడా స్వాధీనపర్చుకున్నారు. ఈ మొత్తం సుమారు రూ.40వేలు ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రామాలయం సెంటర్లో దాచిన డబ్బును తీస్తున్న దొంగ

వివాహిత ఆత్మహత్య

ములకలపల్లి(అశ్వారావుపేట): కడుపునొప్పి తట్టుకోలేని ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిణి/ జ్యోతి(19)కి నాలుగు నెలల క్రితం జగన్నాథపురం పంచాయతీ రాచన్నగూడెం గ్రామానికి చెందిన ఊకే చిన్నరాజులుతో వివాహమైంది. భర్త అనుమతితో పుట్టింటిలో ఉంటూ చదువుతోంది. మంగళవారం కళాశాలకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి చేరుకుంది. రాత్రి ఎనిమిది గంటల సమయంలో భోజనం చేసి పడుకుంది. ఇంతలో ఒక్కసారిగా తీవ్రంగా కడుపునొప్పి వచ్చింది. మందులు వేసుకున్నప్పటికీ తగ్గకపోవడంతో తట్టుకోలేక, ఎవరూ చూడకుండా ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది. తల్లిదండ్రులు పాల్వంచ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఎస్సై రవిందర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రానైట్ అక్రమ క్వారీపై 'మైనింగ్' దాడులు

తిరుమలాయపాలెం(పాలేరు): మండలంలోని ఆకేరు గ్రామ సమీపంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీపై మైనింగ్ అధికారులు బుధవారందాడులు చేశారు. పిండిప్రోలు రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 550ఇ లో గతంలో శ్రీచంద్ర గ్రానైట్ పేరుతో క్వారీ ఉండేది. కొన్నేళ్ల క్రితం దానిని మైనింగ్ అధికారులకు నిర్వాహకులు అప్పగించి, డెడ్ రెంట్ కట్టకుండా వదిలివేశారు. గతంలో క్వారీ నిర్వహణ చేపట్టిన యజమానే అక్రమంగా క్వారీ తవ్వకాలు చేపడుతూ విలువైన గ్రానైట్ సంపదను తరలిస్తున్నారనే సమాచారంతో మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఏడీ నర్సింహారెడ్డి ఆదేశాలతో మైనింగ్ రాయల్టీ ఆర్ఐ గంగాధర్, టీపీ రమేష్, పిండిప్రోలు వీఆర్ఓ ముత్యాలరావు, సిబ్బంది పాల్గొన్నారు. క్వారీలో గ్రానైట్ నిల్వలు, ప్రాక్లెయిన్, ఇతర యంత్ర పరికరాలను గుర్తించారు. మైనింగ్ ఏడీ నర్సింహారెడ్డిని 'సాక్షి' వివరణ కోరగా.. ''క్వారీకి సంబంధించిన పత్రాలను పరిశీలిస్తున్నాం. అక్రమమని తేలితే చర్యలు తీసుకుంటాం'' అని చెప్పారు.

12మంది బెల్ట్ షాపు నిర్వాహకుల బైండోవర్

ఇల్లెందు: ఇల్లెందు పట్టణంలో వివిధ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 12 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్టు సీఐ డి.వేణుచందర్ తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని 24 వార్డుల్లో, అటు రొంపేడు, ఇటు సుదిమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని 21 ఏరియా, సుభాష్‌నగర్ ఏరియాలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 12 మందిని అరెస్ట్ చేశారు. తహసీల్దార్ శ్రీనివాసులుకు బైండోవర్ చేశారు.

టేకులపల్లిలో ఏడుగురు..

వినాయక చవితి నేపథ్యంలో, ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా ఉండేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం ఏడుగురిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఒడ్డేపల్లి మురళి తెలిపారు. వారిని తహసీల్దార్ సరికొండ అంజం రాజుకు బైండోవర్ చేశారు.

రామయ్యకు వైభవంగా నిత్య కల్యాణోత్సవం

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బుధవారం నిత్య కల్యాణోత్సవాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. తెల్లవారుజామున 4.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి గర్భగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. గోదావరి పుణ్య జలాలతో భద్రుని గుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజల అనంతరం ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయ ప్రాకార మండపానికి తీసుకొచ్చారు. అక్కడ స్వామి వారికి విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణగావించారు. కల్యాణాన్ని తిలకించిన భక్తుల గోత్ర నామాలను స్వామి వారికి విన్నవించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్య కల్యాణం జరిపిం చారు. భక్తులకు స్వామి ప్రసాదాలను అందించారు.

'నకిలీ' కేసులో వీఆర్వో సస్పెన్షన్

అశ్వారావుపేటరూరల్: నకిలీ పాస్ పుస్తకాల కేసులో ఇటీవల అరెస్ట్ అయిన ఓ వీఆర్‌ఓపై సస్పెన్షన్ వేటు వేస్తూ బుధవారం రాత్రి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశాలు జారీ చేశారు. మండల పరిధిలోని కన్నాయిగూడెం వీఆర్‌ఓగా పని చేస్తున్న పద్దం రమేష్‌ను కొద్ది రోజుల క్రితం నకిలీ పాస్ పుస్తకాల వ్యవహారంలో సత్తుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో నిందితునిగా ఉన్న రమేష్‌ను సస్పెండ్ చేసినట్లు స్థానిక తహసీల్దార్ యలవర్తి వెంకటేశ్వర్లు తెలిపారు.

ముంపు ప్రాంతాల పరిశీలన



ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ శివనారాయణరెడ్డి

సాక్షి ఎఫెక్ట్..

బూర్గంపాడు(పినపాక): పోలవరం ముంపు స్థితిగతులను పరిశీలించేందుకు అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ప్రాజెక్ట్ నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రంలో ముంపుకు గురయ్యే వ్యవసాయ భూములు, గ్రామాల స్థితిగతులపై రెండునెలలుగా 'సాక్షి' కథనాలను ప్రచురిస్తోంది. ఈ కథనాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పర్యావరణ అనుమతులపై, ముంపు గ్రామాలు, వ్యవసాయభూముల భవిష్యత్‌పై నెలన్నర క్రితమే సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ క్రమంలో స్థానికుల్లో నెలకొన్న భయాందోళనలు తెలుసుకునేందుకు, వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. భద్రాచలం ఆర్డీఓ శివనారాయణరెడ్డి బుధవారం పోలవరం ముంపుకు గురయ్యే భూములను పరిశీలించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముంపు ప్రాంతాలను సర్వేచేసి రాళ్లు పాతిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. స్థానిక రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే విధంగా ఇరిగేషన్‌శాఖ అధికారులు కూడా బుధవారం పోలవరం ముంపు భూములను పరిశీలించి తగు నివేదికలను సిద్ధం చేస్తున్నారు. పోలవరం ముంపునకు సంబంధించి ప్రభుత్వం స్పందించి స్థానికుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని ఎంపీపీ కైపు రోశిరెడ్డి.. భద్రాచలం ఆర్డీఓ శివనారాయణరెడ్డిని కోరారు. కార్యక్రమాల్లో స్థానిక వీఆర్‌ఓ వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు జక్కం సర్వేశ్వరరావు, మారం శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

21 ఇన్‌క్లైన్‌ను సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్



21 ఇన్‌క్లైన్‌ను సందర్శిస్తున్న డైరెక్టర్ చంద్రశేఖర్

ఇల్లెందుఅర్బన్: సింగరేణి ఇల్లెందు ఏరియా 21 ఇన్‌క్లైన్ భూగర్భగనిని గురువారం సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎస్.చంద్రశేఖర్ సందర్శించారు. గనిలో చేపడుతున్న రక్షణ చర్యలను పరిశీలించారు. ఏరియాలోని జేకే–5 ఓసీ, కేఓసీలో బొగ్గు ఉత్పత్తి, రవాణ వివరాలను జీఎం లక్ష్మీనారాయణ, ఏజెంటు వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించేందుకు కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. డైరెక్టర్ వెంట కేఓసీ పీఓ వేణుగోపాల్ , మేనేజర్ కృష్ణయ్య ఉన్నారు

'కోడ్ ఆఫ్ డిసిప్లేన్'ను సవరించాల్సిందే..

జీఎల్‌బీకేఎస్ ఉపాధ్యక్షుడు కె విశ్వనాథ్



మాట్లాడుతున్న ఉపాధ్యక్షుడు విశ్వనాథ్

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లేన్ సవరించాకే ఎన్నికలు నిర్వహించాలని జీఎల్‌బీకేఎస్ ఉపాధ్యక్షుడు కె. విశ్వనాథ్ ఆరోపించారు. బుధవారం ఇఫ్టూ కార్యాలయంలో జరిగిన సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం 2016–17 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాల్లోనుంచి 30శాతం కార్మికులకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్టులు రద్దుచేసి అండర్ గ్రౌండ్ బావులను తవ్వించాలని కోరారు. వారసత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తుచేసుకున్న వారందరికీ బోర్డ్ మెడికల్ ద్వారా ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఎల్ విశ్వనాథ్, రాంటెంకి అశోక్, కాపుకృష్ణ, సంజీవరావు, ఎం. చంద్రయ్య పాల్గొన్నారు.

హామీల అమలులో టీఆర్‌ఎస్ విఫలం

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



పార్టీలోకి చేరిన కుటుంబాలతో మాజీ ఎమ్మెల్యే రేగా

మణుగూరుటౌన్ (పినపాక): హామీల అమలులో టీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రేగా కాంతారావు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో రిటైర్డ్ తహసీల్దార్ కోటేశ్వరరావు, అప్పారావు, వెంకటేశ్వరరావు, రమణలతో పాటు సమితి సింగారం గ్రామానికి చెందిన 150 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వీరికి రేగా పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మండలం ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు కాంగ్రెస్ హయాంలో రూ.63 కోట్ల నిధులు చేస్తే అధికార పార్టీ నాయకులు సరైన నివేదికలు సమర్పించక పోవడంతో ప్రపంచ బ్యాంకు మరో రూ.25 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా నేటికి మంచినీటి సరఫరా ప్రారంభానికి నోచుకోలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిడెం అంజెమ్మ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోషం నర్సింహారావు, మండల, పట్టణ అధ్యక్షులు యాదగిరిగౌడ్, ఈరెల్లి సత్యనారాయణ, చిడెం నాగేశ్వర్‌రావు, వెంకటయ్య, తూపూడి శ్రీను, టి.కృష్ణ, హరికృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మట్టి గణపతే మేలు

విగ్రహాల తయారీలో సోంపెల్లి విద్యార్థులకు ప్రథమస్థానం



బహుమతులు అందుకుంటున్న విజేతలు (ఇన్‌సెట్) నవ్య, దీపికలు తయారుచేసిన మట్టిగణపతి



బూర్గంపాడు(పినపాక): రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో బుధవారం పాల్వంచలో నిర్వహించిన మట్టి గణపతి విగ్రహాల తయారీ పోటీల్లో బూర్గంపాడు మండలం సోంపెల్లి పాఠశాలకు చెందిన నవ్య, దీపికలు ప్రథమస్థానంలో నిలిచారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. సోంపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు మోహన్ ఆ పాఠశాల విద్యార్థులకు మట్టి గణపతి తయారీలో మెళకువలు నేర్పించాడు. విజేతలుగా నిలిచిన నవ్య, దీపికలకు నిర్వహకులు బహుమతులను అందజేశారు.

ఏకలవ్య గురుకులంలో దరఖాస్తుల స్వీకరణ



దమ్మపేట: విద్యార్థిని నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న బురాన్

దమ్మపేట(అశ్వారావుపేట): మండల పరిధిలోని గండుగులపల్లిలో ఏర్పాటు చేయనున్న గిరిజన బాలికల ఏకలవ్య గురుకుల పాఠశాలలో 5, 6 తరగతులకు సంబంధించిన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ బుధవారం ప్రారంభమైంది. గిరిజన గురుకులాల వరంగల్ రీజియన్ అధికారి బురాన్, స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ సీతాకుమారి దరఖాస్తులను స్వీకరించారు. పాఠశాలలో ఎస్టీ 64, ఎస్సీ 10, బీసీ 4, ఇతరులకు 2 సీట్లు కేటాయించినట్లు వారు తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 26 వతేదీ వరకు స్వీకరిస్తున్నట్లు వారు తెలిపారు. తొలిరోజు 6వ తరగతికి 27, 5వ తరగతికి 61 మంది దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుర్సం కవిత, మాజీ సొసైటీ అధ్యక్షుడు పైడి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు పాల్గొన్నారు.

గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ ఏమైంది?

బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



మాట్లాడుతున్న బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

పాల్వంచ(కొత్తగూడెం): ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను కేసీఆర్ విస్మరించారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక దమ్మపేట సెంటర్ వద్ద భారతీయ జనతా గిరిజన మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు భూక్యా బాబురావు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో కేసీఆర్ అధికారంలో వస్తే గిరిజనులకు 12శాతం రిజర్వేషన్‌కు పెంచి.. 500మంది జనాభా దాటిన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ కొండి ప్రభాకర్, జిల్లా గిరిజన నాయకులు ఈసం నర్సింహారావు, కుంజా ధర్మా పాల్గొన్నారు.


కిట్టు.. హిట్టు..!


వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.

> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.

> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.





ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.

ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.

జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.
తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు

	పరీక్షలు చేయించుకున్న గర్భిణులు	మొత్తం ప్రసవాలు	అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు
ఆదిలాబాద్	1,582	1,121	1,010
కరీంనగర్	831	952	873
ఖమ్మం	1,489	1,251	1,193
మహబూబ్‌నగర్	3,031	2,251	1,909
మెదక్	1,564	817	769
నల్లగొండ	1,929	1,335	1237
నిజామాబాద్	4,365	1,990	1,800
రంగారెడ్డి	3,744	1,158	1,045
వరంగల్ అర్బన్	1,918	2,839	2,806

నాలుగు విడతలుగా నగదు..

గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్‌ఏ మాత్రలు, టీబీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.


- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీబీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు



జీఎస్టీలోకి మారలేదా?

- నమోదైన వ్యాపారులు : 1,95,411
- ఇంకా మారాల్సింది: 5, 639
- అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
- చర్యలకు సిద్ధమంటున్న అధికారులు



వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.

2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

డివిజన్	మొత్తం డీలర్లు	ఐడీలు జారీ	జీఎస్‌టీగా మారిన డీలర్లు
అబిడ్స్	12,016	11,524	10,549
ఆదిలాబాద్	9,660	9,567	9,048
బేగంపేట	10,278	10,132	9,433
చార్మినార్	16,766	16,282	15,311
హైదరాబాద్ రూరల్	29,241	28,129	25,637
కరీంనగర్	15,704	15,402	14,363
నల్లగొండ	18,798	18,530	17,533
నిజామాబాద్	17,367	16,766	15,515
పంజగుట్ట	13,647	13,332	12,078
సరూర్‌నగర్	29,039	28,550	25,695
సికింద్రాబాద్	18,290	17,932	16,096
వరంగల్	27,761	26,782	24,153
మొత్తం	2,18,567	2,12,928	1,95,411

వారు.. పొలం'బడి'లో విద్యాబుద్ధులు నేర్చుకుంటూ..'వరి' కొత్తగా ముందుకు 'సాగు'తున్నారు. తరగతి గదికే పరిమితం కాకుండా ఊరిబాట పట్టి..వ్యవసాయ 'క్షేత్ర'పరిశీలన చేస్తున్నారు. బురదమడిలోకి దిగి..నాట్లేస్తూ..గట్లపై తిరుగుతూ తెగుళ్ల పీడకు నివారణ చెబుతూ..పత్తి పంటలో కలియతిరిగి యాజమాన్య పద్ధతులు వివరిస్తూ.. రైతుకు తోడ్పాటునందిస్తున్నారు. కోర్సులో భాగంగా..పంట పొలాలను సందర్శిస్తూ..తాము విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూనే వ్యవ'సాయం' చేస్తూ.. శభాష్ అనిపించుకుంటున్నారు అగ్రికల్చర్ విద్యార్థులు.

విద్యార్థుల వ్యవసాయం

మెళకువలు బోధిస్తూ, పల్లెల్లో సాగుతూ..

వ్యవసాయ కళాశాల విద్యార్థుల 'క్షేత్ర' పర్యటన



దాచాపురంలో నాటేస్తున్న అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థినులు

వైరా:

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు పంటల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. రావే (రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్) కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని సాగు విధానాన్ని తెలుసుకోవడం, రైతులకు మెళకువలు వివరించడం చేస్తున్నారు. జిల్లాలోని వైరా, కొణిజర్ల, తల్లాడ మండలాల్లో పంటచేలను చుట్టేస్తున్నారు. వైరా కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఆధ్వర్యంలో విద్యార్థినులు క్షేత్రస్థాయి శిక్షణను పొందుతున్నారు. వ్యవసాయంపై రైతులకు సలహాలు, సూచనలు చేస్తూ, మెళకువల బోధిస్తున్నారు. అధిక దిగుబడికి పాటుపడుతున్నారు. రైతులకు అవగాహన సదస్సులను నిర్వహించి నూతన పద్ధతులు చెబుతున్నారు. రైతులతో కలిసి ఉదయాన్నే పంట పొలాలకు వెళుతూ ఖరీఫ్ సీజన్‌లో ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్నతో పాటుగా కూరగాయల సాగు విధానంపై అవగాహన కల్పిస్తున్నారు. ఇలా వైరా మండలం దాచాపురంలో కొన్ని రోజులుగా వ్యవసాయ విద్యార్థులు సాగులో మమేకం అవుతున్నారు. వారిని 'సాక్షి' పలుకరించగా ఎంతో ఆనందంగా వివరాలు చెప్పుకొచ్చారిలా..

రైతులవి పాత పద్ధతులు..



రైతులు చాలా పురాతన పద్ధతులను పాటిస్తున్నారని గమనించాం. ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేసేలా వివరించాం. దీనికి మంచిగా స్పందించారు.
– కె.మౌనిక, హుజూర్‌నగర్, సూర్యాపేట జిల్లా

తెగుళ్ల గురించి చెప్పిన..



వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నా. తెగుళ్లపై అవగాహన కల్పించా. పంట ఎదుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు వివరించా.
– ఎం.జ్యోత్స్న, వెంకటాపూర్, వరంగల్ జిల్లా

రసంపీల్చే పురుగు డేంజర్..



ఎక్కువ మంది రైతులు పత్తి సాగు చేస్తున్నారు. ఆగస్టు నెలలో రసం పీల్చే పురుగులు పంటలను పాడు చేస్తాయి. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించా.
–ఆర్.అనూష, కామేపల్లి, ఖమ్మం జిల్లా

రైతులు స్పందిస్తుండ్రు..



వ్యవసాయంలో ఆధునిక పరిజ్ఞానం, సాంకేతికతను అమలు చేస్తే చక్కని ఫలితాలు సాధించొచ్చు. మేం జాగ్రత్తలు చెబుతుంటే రైతులు మంచిగా స్పందిస్తుండ్రు.
– కె.ఇస్రా, మహబూబాబాద్.

రైతుల కష్టాలు తెలిశాయి..



రైతులు కష్టపడి వ్యవసాయం చేస్తారు. భూమిని దున్నేప్పటి నుంచి విత్తనాలు వేయడం, మందులు కొట్టడం ఇలా ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు పాటించాల్సి ఉంది.
– ఆర్.కరుణశ్రీ, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా

నీటిపొదుపు చెప్పిన..



నీటి వనరుల వినియోగం, నీటిని పొదుపుగా వాడుకునే విధానంపై అవగాహన కల్పించిన. మోటర్ల ద్వారా సాగు చేసే రైతులకు విద్యుత్ వినియోగం గురించి చెప్పిన.
– బి.రాజేశ్వరి, నాగర్‌కర్నూల్



రైతులకు అవగాహన కల్పిస్తూ..



పత్తి సాగు జాగ్రత్తలు చెబుతూ..



రైతుతో కలిసి ట్రాక్టర్‌పై చేనుకు వెళుతున్న విద్యార్థినులు

భద్రాద్రి కొత్తగూడెం | గురువారం | ఆగస్టు | 24 | 2017 | సాక్షి



ఖనిలోని ఎస్సీఎంఎల్‌యూ కార్యాలయం

అంతర్గత వైరుధ్యం .. ఎన్నికలకు దూరం

అనివార్యంగా పోటీ చేయలేకపోతున్న పలు సంఘాలు

అంతర్గత వైరుధ్యాల కారణంగా సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కొన్ని కార్మిక సంఘాలు పోటీ చేసే అవకాశాన్ని కోల్పోవాల్సి వచ్చింది. విభేదాల వల్ల కొన్ని యూనియన్లలో చీలికలు ఏర్పడ్డాయి. వేరు కుంపటిపెట్టుకున్న వాటిల్లో ఒక వర్గానికి మాత్రమే ఎన్నికల అధికారులు గుర్తింపు నివ్వడంతో.. మరో వర్గం పోటీకి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గోదావరిఖని:

ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్సీఎంఎల్‌యూ) కొనసాగుతోంది. గతంలో ఈ యూనియన్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.వెంకట్రావు వ్యవహరించారు. వెంకట్రావు 2016 ఆగస్టు 7న ఆ యూనియన్‌కు అధ్యక్షుడుగా ఉన్న జి.సంజీవరెడ్డిని, ప్రధాన కార్యదర్శి ఎస్.నర్సింహరెడ్డిని ఆ పదవుల నుంచి తొలగించారు. అలాగే ఆగస్టు 15న జరిగిన మరో సమావేశంలో ఇక నుంచి ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా కాకుండా స్వతంత్రంగా పనిచేస్తుందని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత 2016 ఆగస్టు 18న వెంకట్రావు ఎస్సీఎంఎల్‌యూను వీడి టీబీజీకేఎస్‌లో చేరారు. దీంతో ఎస్సీఎంఎల్ యూనియన్‌కు అధ్యక్షుడిగా పిచ్చేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా నాయిని మల్లేశ్‌ను ఎన్నుకున్నారు. కానీ ఈ కార్యవర్గం చెల్లదని ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా ఉన్న అసలైన యూనియన్ తమదేనని సంజీవరెడ్డి నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.నర్సింహారెడ్డి పేర్కొంటూ 2016 ఆగస్టు 21న జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమావేశంలో యూనియన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించిన ఐదుగురిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇలా సింగరేణిలో ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (రిజిస్టర్ నెంబర్: 2064) పేరుతో రెండు వర్గాలు పనిచేశాయి. ఇలా సాగుతున్న క్రమంలో ఈ నెల 21 సింగరేణి గుర్తింపు ఎన్నికల కోసం డిప్యూటీ సీఎల్‌సీ హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశానికి ఈ రెండు వర్గాలు హాజరయ్యాయి. కానీ ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా ఉంది తమ యూనియనే అని 1959 నుంచి పనిచేస్తున్నదని వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి డిప్యూటీ సీఎల్‌సీ శ్యాంసుందర్‌కు పత్రాలు సమర్పించారు. సీఎల్‌సీ వాటిని పరిశీలించి ఈ నెల 22న వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి సంజీవరెడ్డి నాయకత్వంలో ఉన్న ఎస్సీఎంఎల్‌యూకే అవకాశం ఉందని, మిగతా వర్గానికి లేదని ఆయన తేల్చి చెపుతూ లేఖను పంపించారు.

పోటీలో చందన్న వర్గం..

ఇప్టూకు అనుబంధంగా ఉన్న గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం (జీఎల్‌బీకేఎస్..రిజిస్టర్ నెంబర్: బీ–921)లోనూ ఇలాంటి పరిస్థితే నెలకొంది. 2013లో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాయల వర్గం, చంద్రన్న వర్గంగా విడిపోయింది. దీంతో దాని అనుబంధ సంఘం ఇప్టూలోనూ రెండు వర్గాలు ఏర్పడ్డాయి. కార్యాలయాల పంచాయతీ ఏర్పడగా.. రెండు వర్గాలు కోర్టును ఆశ్రయించాయి. కాగా ప్రస్తుత ఎన్నికల సమయంలో డిప్యూటీ సీఎల్‌సీ నుంచి చంద్రన్న వర్గానికి చెందిన జీఎల్‌బీకేఎస్ వర్గానికే లేఖలు అందాయి. దీంతో ఆ వర్గం నాయకులే సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మరో వర్గానికి ఎన్నికల్లో అనివార్యంగా పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. ఇలా పలు యూనియన్లు సింగరేణిలో కీలకంగా పనిచేస్తున్నప్పటికీ అంతర్గతంగా ఏర్పడిన వైరుధ్యాల కారణంగా ఎన్నికల్లో పోటీకి దూరంగా పరిస్థితి నెలకొంది.

ఐఎన్‌టీయూసీని ఆదరించండి

యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్


మాట్లాడుతున్న బి.జనక్‌ప్రసాద్

గోదావరిఖని: సింగరేణిలో 6వ సారి జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌ను ఆదరించి గెలిపించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్ కోరారు. బుధవారం ఆర్జీ–1 ఏరియా వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలు ప్రస్తుతం గుర్తింపు కార్మిక సంఘం అసమర్థతో అమలుకు నోచుకోలేదన్నారు. ముఖ్యంగా మైనింగ్ స్టాఫ్, క్లరికల్, ఈపీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డ్స్, ట్రేడ్స్‌మెన్లు, పారామెడికల్ సంబంధిత కార్మికులకు క్యాడర్ స్కీం అమలు చేయించలేకపోయిందన్నారు. టీబీజీకేఎస్ అవగాహన లోపంతో పారామెడికల్ సిబ్బంది నష్టపోయారని తెలిపారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి నాయకత్వంలో హక్కులు సాధించేందుకు రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. అనంతరం యూనియన్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింహారెడ్డి, ముఖ్య ఉపాధ్యక్షులు బడికెల రాజలింగం, ఆర్జీ రీజియన్ ప్రధాన కార్యదర్శి పి.ధర్మపురి పాల్గొన్నారు.

ఒప్పందం కాకుంటే సమ్మెకు దిగుతాం

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

శ్రీరాంపూర్: బొగ్గుగని కార్మికుల వేతనాల పెరుగుదల కోసం గురువారం ఢిల్లీలో జరిగే వేజ్‌బోర్డు చర్చల్లో ఒప్పందం జరుగకుంటే సమ్మె చేస్తామని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. బుధవారం ఆయన శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల రాంచీలో జరిగిన వేజ్ బోర్డు చర్చల్లో ఒప్పందం జరిగినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారని అందులో పూర్తిగా తేలలేదన్నారు. గురువారం జరిగే చర్చలే ఎంతో ప్రధానమైనవన్నారు. ఇందులో వేతన పెరుగదల 21 శాతం తగ్గకుండా, స్పెషల్ అలవెన్సు 4 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా 12.5 శాతం అండర్ గ్రౌండ్ అలవెన్సును ఏమాత్రం తగ్గించినా ఊరుకోమన్నారు. అన్ని అలవెన్సుల్లో 21 శాతం పెరుగదల కనిపించాలని డిమాండ్ చేశారు. అలాగైతేనే ఒప్పందం చేసుకుంటామని లేకుంటే సమ్మెకు దిగుతామన్నారు. శ్రీరాంపూర్‌లో అధికారులు టీబీజీకేఎస్‌కు భయపడి పని చేస్తున్నారని ఆరోపించారు. వారసత్వ ఉద్యోగాలు పోవడానికి, గోల్డెన్‌హ్యాండ్ షేక్‌తో వేలాది మంది ఉద్యోగులను వదిలి వెళ్లడానికి, డిస్మిస్ కావడానికి ఏఐటీయూసీ యూనియన్ కారణం అన్నారు. ఆయూనియన్‌కు ఓటేస్తే ఓటు మురిగిపోతుందన్నారు. ఈ ఎన్నికలతో కార్మికుల జీవితాలు ముడిపడి ఉన్నాయన్నారు. ఈ సారి హెచ్‌ఎంఎస్‌ను ఆదరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ బ్రాంచీ సెక్రెటరీ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్, తిరుపతిగౌడ్, నాయకులు తిప్పారపు సారయ్య, కొండేటి శ్రీనివాస్, నర్సింగ్‌రావు, కాల్వ శ్రీనివాస్, అశోక్, మల్లయ్య, బానయ్యలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ -ఐఎన్‌టీయూసీ దోస్తీ?

26న హైదరాబాద్‌లో రెండు సంఘాల నేతల భేటీ

గోదావరిఖని/కోల్‌బెల్ట్(భూపాలపల్లి): సింగరేణిలో అక్టోబర్ 5వ తేదీన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కార్మిక సంఘాలు పొత్తులపై దృష్టి సారించాయి. ఈ ఎన్నికల్లో కీలక సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కలిసి పోటీ చేసేందుకు అంతర్గతంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే పూర్తిస్థాయిలో ఒక అవగాహనకు వచ్చేందుకు ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో ఈ రెండు సంఘాలకు చెందిన నాయకులు భేటీ కానున్నట్లు సమాచారం. సింగరేణిలో 1998లో మొదటి సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించింది. రెండో సారి, నాల్గవ సారి కూడా ఏఐటీయూసీ గెలుపొందింది. ఐదో దఫా 2012లో జరిగిన ఎన్నికల్లో టీబీజీకేఎస్ విజయం సాధించగా.. ఈ సారి ఎలాగైన విజయం సాధించాలనే లక్ష్యంతో ఏఐటీయూసీ ముందుకు సాగుతున్నది. అందులో భాగంగానే ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్లు ఒకే గొడుగు కిందకు వచ్చేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

స్టార్ గుర్తుపై పోటీ..

ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న జి.సంజీవరెడ్డి జాతీయ స్థాయిలో కీలకంగా పనిచేస్తున్నారు. కార్మికు సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఇతర యూనియన్లను కలుపుకుని ముందుకు సాగుతున్నారు. ఈ తరుణంలో గతంలో సంజీవరెడ్డి సీపీఐకి చెందిన పార్లమెంట్ సభ్యుడు, ఏఐటీయూసీ జాతీయ నాయకులు గురుదాస్ దాస్‌గుప్తాతో ఐక్యంగా పనిచేసే విషయమై చర్చించినట్లు యూనియన్ శ్రేణులు చెబుతున్నాయి. దానికొనసాగింపుగా సింగరేణిలో కూడా ప్రస్తుత గుర్తింపు ఎన్నికల్లో ఈ రెండు కలిసి పోటీ చేస్తే మేలు జరుగుతుందనే అభిప్రాయానికి నాయకులు వచ్చినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్లకు చెందిన ముఖ్య నాయకులు భేటీ కానున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో గెలిస్తే రెండు యూనియన్లు సగం సగం పదవులు తీసుకుంటారా ? లేక ఏఐటీయూసీకి 60 శాతం, ఐఎన్‌టీయూసీకి 40 శాతం పదవులు అప్పగిస్తారా? అనేది ఈ భేటీలో చర్చకు రానున్నట్లు తెలిసింది. అలాగే ఏఐటీయూసీకి చెందిన చుక్క (స్టార్) గుర్తుపై పోటీ చేయనుండగా....ఇందుకు ఐఎన్‌టీయూసీ నాయకత్వం కూడా సమ్మతించినట్లు సమాచారం. మొత్తంమీద సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కలిసి పోటీ చేయడం ఖాయమనే సంకేతాలు రెండు యూనియన్లలోని కిందిస్థాయి క్యాడర్‌కు చేరగా...వారు కూడా ఈ కలయికపై సానుకూలంగా ఉన్నట్లు తెలిసింది.

కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను మార్చాలి

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి


గని అధికారికి వినతిపత్రం అందజేస్తున్న రాజారెడ్డి

గోదావరిఖని: సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను మార్చకుండా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తే ఒప్పుకునేది లేదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లు, ఓసీపీలపై కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరంచి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొగ్గు పరిశ్రమలో 2017 జూన్ 18, 19, 20 తేదీల్లో ఇచ్చిన సమ్మె నోటీసు సందర్భంగా చర్చ జరిగిన సమయంలో కేంద్ర ప్రభుత్వం, బొగ్గు పరిశ్రమల యాజమాన్యం రెండు నెలల్లో 10వ వేతన ఒప్పందం చేసుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. కానీ వేతన ఒప్పందంపై జరుగుతున్న చర్చల్లో కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ బోర్డు డైరెక్టర్లు జోక్యం చేసుకొని జీతాలు, అలవెన్స్‌లపై నిరంతరం ఒత్తిడి తీసుకురావడంతో ప్రతిష్టంభన ఏర్పడిందన్నారు. దీనిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా బుధవారం నిరసన తెలిపామన్నారు. వేతన ఒప్పందం ఆలస్యంపై కార్మికులలో పెరుగుతున్న అసహనం తీవ్ర పోరాటాలకు దారితీయక ముందే ఒప్పందం పూర్తి చేయాలని కోరారు. అనంతరం గనుల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఆర్జీ–1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, తోట నరహరిరావు, ఎ.మచ్చయ్య, కె.గంగారావు, కె.రాజ్‌కుమార్, వంగల రాములు, కె.సత్తయ్య, ఎ.మహేష్ పాల్గొన్నారు.

ఇంకా 'పార్టీ'డేసే..!



సెప్టెంబర్ 30తో ముగియనున్న ఎక్సైజ్ పాలసీ

హైవేల వెంట 40మద్యం షాపులు, 30బార్లు కనుమరుగు



ఖమ్మంలోని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం

ఖమ్మంక్రైం: గత సంవత్సరం అక్టోబర్ 1న ప్రారంభమైన ఎక్సైజ్ పాలసీ గడువు సెప్టెంబర్ 30తో పూర్తి కానుంది. అంటే ఇంకా నలభై (ఫార్టీ) రోజులే ఉన్నాయి. దీంతో వైన్స్ షాపుల యజమానులు తమ స్టాక్‌ను పూర్తిచేసేందుకు సిద్ధమయ్యారు. ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో గతేడాది 144 షాపులకు టెండర్లు నిర్వహించి, డ్రా పద్దతిలో ఎంపిక చేశారు. ఖమ్మంలో 68 వైన్స్, భద్రాద్రి కొత్తగూడెం పరిధిలో 76 షాపులు ఉన్నాయి.

మరో సంవత్సరం పొడిగిస్తారనే ఆశ..!

రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని మరో సంవత్సరం పోడిగిస్తుందనే ప్రచారం ఉండడంతో వైన్స్ నిర్వహిస్తున్న వారు ఆనందంలో ఉన్నారు. ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు విడుదల కాకపోవడంతో..పొడిగిస్తారా, ముగిస్తారా..? అనేదానిపై తేల్చుకోలేక పోతున్నారు. హైదరాబాద్‌లో ఎక్సైజ్ ఉన్నతాధికారులను కలిసి ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

హైవేల వెంట 40వైన్స్, 30 బార్లు కనుమరుగు..

సుప్రీంకోర్టు తీర్పుతో హైవేల వెంట ఉన్న 40వైన్స్, 30బార్లు తెర మరుగుకానున్నాయి. కొత్త ఎక్సైజ్ పాలసీ నుంచి అవి కనిపించవు. ఇప్పటికే పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో హైవేల వెంట వైన్స్, బార్లను తొలగించారు. ఇక్కడ ఎక్సైజ్ పాలసీ ముగిసేవరకు సమయం కావాలని యజమానులు స్టే తెచ్చుకోవడంతో వాయిదా పడింది.

రూ.85కోట్ల మద్యం అమ్మకాలు..

గత సంవత్సరం ఎక్సైజ్ పాలసీ మొదలైన అక్టోబర్ 1వ తేదీనుంచి ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెంలలో జూలై నెలవరకు రూ.85.69 కోట్ల అమ్మకాలు సాగాయి. సెప్టెంబర్ 30వరకు ఈఅమ్మకాలు 100కోట్లకు చేరుకుంటాయని అంచనా

అరటిగెల ధర @ రూ.350



మార్కెట్‌కు వచ్చిన అరటి గెలలు

అశ్వారావుపేటరూరల్: అరటి గెల ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. అశ్వారావుపేటలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో బుధవారం మార్కెట్‌కు వివిధ ప్రాంతాల నుంచి రైతులు అరటి గెలలను తెచ్చారు. గెల ధర అత్యధికంగా రూ.350 వరకు, కనిష్టంగా రూ.80 పలికింది. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అరటి గెలల్లో నాణ్యత పడిపోయిందని, వినాయక చవితి పండగ సమీపించడంతో ధరలు నిలకడగా ఉన్నట్లు వ్యాపారులు తెలిపారు.

శాటిలైట్ సర్వేకు 'మైనింగ్' శ్రీకారం

క్వారీలకు ఇక జియో టాగింగ్ కచ్చితం

పాల్వంచరూరల్: మైనింగ్ శాఖ పరిధిలోని క్వారీల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు శాటిలైట్ సర్వే ప్రారంభించారు. తొలుత పాల్వంచలోని క్వారీల్లో శ్రీకారం చుట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 352 గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. ఖమ్మంజిల్లాలో 314, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 38 ఉండగా..అనేక సంవత్సరాలుగా వీటిని నిర్వహిస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది కార్మికులకు ఉపాధి లభిస్తోంది. అయితే..క్వారీల్లో లీజుకు తీసుకున్న దానికంటే యజమానులు అదనంగా విస్తరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం డిజిటల్ గ్లోబల్ పొజిషన్ సిస్టం (డీజీపీఎస్) ద్వారా క్వారీల్లో కర్ణాటక రాష్టానికి చెందిన చైతన్య జిలాయాజీ కన్సల్‌టెన్సీతో సర్వే చేయిస్తోంది. 8 బృందాలతో జియో టాగింగ్ చేసి హద్దులు నిర్ణయించనున్నారు. అనంతరం ట్యాబ్‌ల ద్వారానే ఆన్‌లైన్‌లో క్వారీల తనిఖీలు నిర్వహించే వీలుంటుందని అధికారులు చెప్పారు. ఐటీ సహకారంతో..మైనింగ్ శాఖలో సమూల మార్పులు తీసుకొస్తున్నారు. నవంబర్ 30వ తేదీ నాటికి శాటిలైట్ సర్వే పూర్తవుతుందని జిల్లా భూగర్భ గనులశాఖ ఏడీఏ వి.లక్ష్మీ ప్రసాద్ 'సాక్షి'కి తెలిపారు.



తోగ్గూడెం క్వారీలో డిజిటల్ సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

పారిశ్రామికాభివృద్ధి సంస్థ చైర్మన్ బేగ్



సదస్సులో మాట్లాడుతున్న బేగ్

మధిర: రజకుల సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ బేగ్ అన్నారు. ఉమ్మడి జిల్లా రజకుల అవగాహన సదస్సు సందర్భంగా బుధవారం మధిరలో రజకులు ర్యాలీ నిర్వహించారు. సాయిబాబా కల్యాణ మండపంలో సదస్సుకు బేగ్ హాజరై..చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రజకులకు ఆధునిక పరికరాలు, సొసైటీలకు రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రజక ఫెడరేషన్‌కు అనుబంధమైన 2800 సొసైటీలకు 90శాతం సబ్సిడీపై రూ.30లక్షలు పంపిణీ చేస్తామని వివరించారు. లోన్లు పొందేందుకు మార్గదర్శకాలు, అర్హతలు తెలుసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు త్వరలోనే గడువు తేదీని ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు. రజకసంఘం జిల్లా అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సమన్వయ కమిటీ రాష్ట్ర కోకన్వీనర్లు శ్రీనివాస్, చల్లా వీరేశం, సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడ తిరుమలగిరి రాధాకృష్ణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు తమ్మారపు బ్రహ్మయ్య, రాష్ట్ర కన్వీనర్ కొండూరు సత్యనారాయణ, మధిర నగరపంచాయతీ చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు లింగాల కమల్‌రాజ్, రజకసంఘం నాయకులు పాల్గొన్నారు.

27, 28న పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ పర్యటన

ఖమ్మం: ఈ నెల 27, 28వ తేదీల్లో పార్లమెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంట్ బృందం రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి నేతృత్వంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనుంది. ఈ మేరకు ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం ఓ ప్రకటన వెలువడింది. 27న ఉదయం 11: 30కు ఖమ్మంలోని వెలుగుమట్లకు చేరుకొని అటవీ పార్కును సందర్శించనుంది. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చేరుకుని సింగరేణి కాలరీస్, కేటీపీఎస్‌ను, అనంతరం భద్రాచలం ఐటీసీని సందర్శిస్తారు. 28న ఉదయం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో పూజలు చేసి, మణుగూరు హెవీ వాటర్‌ప్లాంట్‌ను సందర్శిస్తారు.



ఆలయాన్ని దర్శించుకున్న ఐఏఎస్‌ల బృందం

రామయ్య సన్నిధిలో ఐఏఎస్‌ల బృందం

భద్రాచలం: శ్రీ సీతారామచంద్రస్వామి వారిని బుధవారం ఆరుగురు ఐఏఎస్ అధికారులు దర్శించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, తూర్పు గోదావరి కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునరావు, అసిస్టెంట్ కలెక్టర్ జి.చినబాబు, ఐఏఎస్ అధికారి ఆనంద్, మున్సిపల్ కమిషనర్ విజయరామరాజు సాయంత్రం రామాలయం చేరుకున్నారు. అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి మొక్కి, అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలోని శ్రీ లక్ష్మీ తాయారమ్మ వారిని, ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రధానార్చకులు పొడిచేటి జగన్నాథాచార్యులు ఆలయ విశిష్టతను వారికి వివరించారు. అనంతరం వారు రుష్యమూక మ్యూజియాన్ని సందర్శించారు. కార్యక్రమంలో వారి వెంట యటపాక డీటీ చింతామణి, అధికారులు ఉన్నారు.



ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తూ..



వెండితెర



తెలుగు:
నేనే రాజు నేనే మంత్రి: మహేశ్వరి, ఎ/సి, డీటీ ఎస్ (కొత్తగూడెం), **ఆనందోబ్రహ్మ:** విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). **ఫిదా:** దుర్గా, ఎ/సి, డిటిఎస్ (కొత్తగూడెం), **ఫిదా:** శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), **జయ జానకి నాయక:** శ్రీపూర్ణ (కొత్తగూడెం), **శమం తకమణి:** వేణుగోపాల్ (పాల్వంచ), **దండుపాల్యం-2:** శాంతి, (పాల్వంచ), **లై:** పరమేశ్వరి (కొత్తగూడెం)

మున్సిపల్ సమాచారం

కొత్తగూడెం అర్బన్ : మున్సిపల్ కమిషనర్ సైపుల్లా అహ్మద్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

కొత్తగూడెం రైతుబజార్

కూరగాయలు		కిలో ధర(రూ.)
టమాట	–	40
పచ్చిమిర్చి	–	50
వంకాయ	–	25
బెండకాయ	–	40
చిక్కుడు	–	40
ఆలుగడ్డ	–	25
దొండకాయ	–	30
గోరుచిక్కుడు	–	40
బీరకాయ	–	40
కాకరకాయ	–	40
ఉల్లిగడ్డ	–	20
సొరకాయ	–	20
చామగడ్డ	–	40
దోసకాయ	–	35

–కొత్తగూడెం అర్బన్

ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించాలి

కొత్తగూడెంరూరల్: ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్‌రూల్స్ ఆమోదం పొందినందున ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్తయ్య కార్యదర్శి టి.మాధవరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడెంలో జరిగిన ఉపాధ్యాయ క్యాంపేన్‌లో భాగంగా నిర్వహించిన సమావేశంఆల్లో వారు మాట్లాడారు.

మట్టి విగ్రహాలే మేలు

సుజాతనగర్: మట్టి విగ్రహాలను ప్రతిష్ఠిస్తే పర్యావరణానికి మేలు జరుగుతోందని సీతంపేట ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం.గుణిరామ్ అన్నారు. బుధవారం స్థానిక పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల కల్గే ప్రయోజనాలు, రసాయనాలతో కూడిన విగ్రహాల వాడటం వల్ల నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీచర్ కె.స్వరూప భవానీ, ఎస్ఎంసీ చైర్మన్ మంగ్యా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కనువిందు చేసిన రెయిన్‌బో

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం పట్టణంలో బుధవారం సాయంత్రం ఆకాశంలో ఇంద్రధనస్సు కనువిందు చేసింది. సాయంత్రం ఉరుములతో కూడిన చిన్న పాటి వర్షం కురిసింది. ఆ సమయంలో ఏర్పడిన ఇంద్రధనస్సును పట్టణ ప్రజలు ఆసక్తిగా వీక్షించారు.



ఆల్బెండజోల్ తప్పకుండా వేయించాలి

జిల్లా వైద్యాధికారి కె.దయానందస్వామి

పాల్వంచ:

నులిపురుగుల నిర్మూలనకు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రను తప్పని సరిగా వేయించాలని జిల్లా వైద్యాధికారి కె.దయానంద స్వామి అన్నారు. స్థానిక త్రివేణి పాఠశాలలో నులిపురుగుల మాత్ర పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ మాత్రలను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, ఆగష్టు నెలల్లో వేయడం జరుగుతుందన్నారు. పిల్లల ఆరోగ్యాలకు మాత్రలు ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఎల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



త్రివేణి పాఠశాలలో సిబ్బందితో మాట్లాడుతున్న దయానంద స్వామి

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు రాణించాలి

టీమాస్ జిల్లా సమన్వయకర్త మచ్చా వెంకటేశ్వర్లు

పాల్వంచ: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అన్ని రంగాల్లో రాణించాలని టీ మాస్ జిల్లా సమన్వయ కర్త మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి గూడెపూరి రాజు అధ్యక్షతన టీ మాస్ ఫోరం పట్టణ, మండల స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు.

ఈనెల 26న కొత్తగూడెం క్లబ్‌లో టీమాస్ జిల్లా సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు గద్దర్, విమలక్క, తమ్మినేని వీరభద్రం, అనేక మంది అభ్యుదయ వాదులు, మేధావులు పాల్గొంటారని, విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో మాల మహానాడు సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గొడ్ల మోహన్ రావు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తురాక లక్ష్మయ్య, జైభీం సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాధు శంకర్ నాయక్, విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షుడు వెంకటాచారి పాల్గొన్నారు.

సర్పంచ్ మృతి పట్ల పలువురి సంతాపం

జూలూరుపాడు: గుండెపుడి గ్రామ సర్పంచ్ పొనుగుపాటి శ్రీనివాసరావు మృతి పట్ల రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బుధవారం సంతాపం తెలిపారు. సర్పంచ్ శ్రీనివాసరావు భౌతికాయాన్ని సందర్శించిన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్ భౌతికాయాన్ని సందర్శించిన వారిలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండె వీరహనుమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్‌పాషా, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, చింతా స్వరాజ్‌రావు, బొర్రా రాజశేఖర్, లేళ్ల వెంకటరెడ్డి, యల్లంకి సత్యనారాయణ, చంద్ర నరేంద్రకుమార్, వైరా, ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు రాయల పుల్లయ్య, ముక్తి వెంకటేశ్వర్లు, జూలూరుపాడు, ఏన్కూరు ఎంపీపీలు మూడు చిట్టిబాబు, బానోతు పద్మావతి, చావా వెంకటరామారావు, యండపల్లి చిట్టిబాబు, పొన్నెకంటి వీరభద్రం, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలి

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమలయ్య

సుజాతనగర్: ఆటోడ్రైవర్లకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సుజాతనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఆటోడ్రైవర్లు ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. అలాంటి ఆటోడ్రైవర్లకు ప్రభుత్వం డబుల్‌బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జక్కుల రాములు, మల్లేష్, రాజేందర్ పాల్గొన్నారు.

ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన కానిస్టేబుల్ రమేష్

కొత్తగూడెంక్రైం: ప్రమాదంలో కాలు కోల్పోయిన రమేష్ అనే కానిస్టేబుల్‌కు ఎస్పీ అంబర్‌కిషోర్ ఝూ సహకారంతో కృత్రిమ కాలు అమర్చారు. దీంతో బుధవారం రమేష్ ఎస్పీ కార్యాలయానికి వచ్చి ఎస్పీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జూలూరుపాడు మండలంలో విధులు నిర్వహిస్తూ కొన్ని నెలల క్రితం బైక్ యాక్సిడెంట్‌లో రమేష్ కాలుని పోగొట్టుకున్నాడు. ఆరోగ్యభద్రత నుంచి రమేష్‌కు జర్మన్ టెక్నాలజీకి చెందిన కృత్రిమ కాలును అమర్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, జిల్లా పోలీస్ యంత్రాంగం ఉంటుందని మనోధైర్యాన్నిచ్చారు.

'స్వచ్ఛ్‌భారత్' అమలులో అధికారుల నిర్లక్ష్యం

కొత్తగూడెంఅర్బన్: ప్రధానమంత్రి ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ పథకాన్ని అమలు చేయడంలో స్థానిక మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు యేర్రా కామేష్ అన్నారు. బుధవారం బీజేపీ ప్రతినిధి బృందం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన స్వచ్ఛభారత్ మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మల్లేష్, మహేంద్రశ పడాల భాస్కర్, నోముల రమేష్, కందుల విష్ణు పాల్గొన్నారు.

Zone Guide

రేపు మట్టి విగ్రహాల పంపిణీ

సింగరేణి(కొత్తగూడెం): ఏరియాలో ఈనెల 25న వినాయకచవితి పురస్కరించుకొని ఉదయం మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు ఏరియా జీఎం కె.వి.రమణమూర్తి తెలిపారు. బుధవారం ఆయన సాక్షితో మాట్లాడారు. రామవరం, రుద్రంపూర్, గౌతంపూర్ ఏరియాల్లో పంపిణీ చేయనున్నామన్నారు.

ఏరియా డీజీఎం (పర్సనల్)గా బాధ్యతలు చేపట్టిన సాల్మన్

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా డీజీఎం పర్సనల్‌గా సాల్మన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఏరియాలో ఏజీఎం పర్సనల్‌గా గతంలో పనిచేసిన పసుపులేటి శ్రీనివాస్ కార్పొరేట్ ఏరియా పరిధిలోని సింగరేణి సూపర్ బజార్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీఅయ్యారు. ఆయన స్థానంలో ఆర్జీలో పనిచేస్తున్న డీజీఎంను కొత్తగూడెంకు పంపించారు. ఈ సందర్భంగా ఏరియా పర్సనల్ విభాగం అధికారులు, ఉద్యోగులు సాల్మన్‌కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీవైపీఎంలు కిరణ్‌బాబు, బుచ్చయ్య, సలీం, సీనియర్ పివోలు అశోక్, సుజ్ఞాన్, అనిల్, శ్రావణ్, పర్సనల్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ఏబీవీపీ నూతన కమిటీ ఎన్నిక

కొత్తగూడెంఅర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కళాశాల అధ్యక్షుడిగా ఇడు శశికుమార్, ఉప అధ్యక్షుడిగా దేవేందర్, కళాశాల కార్యదర్శి సతీష్, సెక్రటరీ విజయ్, స్టడీ సర్కిల్ సభ్యునిగా వెంకటవాసు, సాయి, విద్యార్థి శక్తిగా సంపత్, మహిళ అధ్యక్షురాలుగా హేమవతి, నాగేందర్, రాజేష్, యాకుబ్, జంపన్న పాల్గొన్నారు.

జీకేఓసీలో స్వచ్ఛ్‌పక్వాడ

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని జీకేఓసీలో బుధవారం స్వచ్ఛపక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జీకేఓసీ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓసీ కార్యాలయ ఆవరణలోని చెత్తచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రం చేసుకున్నారు. కార్యక్రమంలో సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడు గడిపెల్లి కృష్ణప్రసాధ్, సేఫ్టీ ఆఫీసర్ భానుప్రకాశ్, సంక్షేమాధికారి శ్రావణ్‌కుమార్, కాపు కృష్ణ, పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానాన్ని అమలు చేయొద్దు

జూలూరుపాడు: నూతన విద్యావిధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం 6, 7వ తరగతుల్లో డిటెన్షన్ విధానాన్ని అమలు చేస్తే సహించేది లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంటి హెచ్చరించారు. బుధవారం జూలూరుపాడులో జరిగిన ఏఐఎస్ఎఫ్ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్జల సందీప్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే.చాంద్‌పాషా, నాయకులు సమీర్, సురేష్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం – 50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలోరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ప్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ప్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో కంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each-person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

IBPS RRB Special Reasoning

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers. Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.

23) 5; None of the expression follows.

24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.

25) 4; V>W≥X > Z. Hence, V > Z

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగవచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకోవచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తనగుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు




స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది



రంగులు వేయండి






కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



ప్రకృతిని ప్రేమించాలి

- జేసీ రాంకిషన్
- 'నేషనల్ గ్రీన్ కోర్' ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల తయారీపై పోటీ



విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను పరిశీలిస్తున్న జేసీ రాంకిషన్

పాల్వంచ: ప్రతి ఒక్కరూ ప్రకృతిని ప్రేమించే తత్వాన్ని అలవరచుకోవాలని జేసీ ఎం.రాంకిషన్ అన్నారు. బుధవారం స్థానిక ఆశ్రమ పాఠశాలలో పాల్వంచ, కొత్తగూడెం, ములకలపల్లి, బూర్గంపాడు మండలాల విద్యార్థులకు నేషనల్ గ్రీన్ కోర్, జిల్లా సైన్స్ విభాగం, ఆశ్రమ పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల తయారీపై పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యార్థులు తయారు చేసిన విగ్రహాలను పరిశీలించి వారిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రకృతికి హాని కలిగించేలా పండగలు జరుపవద్దన్నారు. చెరువుల్లో పూడిక మట్టితో తయారైన విగ్రహాలను నిమజ్జనం చేస్తే జల కాలుష్యం ఉండదన్నారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు ఏటీడ బ్ల్యూఓ లక్ష్మణ్‌బాబు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. విద్యార్థులకు వాసవీ క్లబ్ వారు బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎస్.చలపతిరావు, హెచ్‌ఎం బుచ్చిరాములు, జిల్లా ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ సంపత్‌కుమార్, ఎంఈఓ సరస్వతి, నిర్వాహకులు పి.శివరామకృష్ణ, పద్మాకర్, పి.సాయికృష్ణ, వై. ప్రకాష్‌కుమార్, ప్రభావతి, కె.విజయలక్ష్మి, మాధవి, పార్థసారధి, వీరన్న, రాజేందర్, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, వాసవీ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్‌రావు, దారా నర్సింహా రావు పాల్గొన్నారు.

గ్రామీణ సంస్కృతికి చిహ్నం జానపదాలు

గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలకు జానపదాలు చిహ్నాలని, వాటిని రక్షించుకోవడం అందరి బాధ్యత అని జేసీ రాంకిషన్ అన్నారు. జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కేటీపీఎస్ కాలనీలో గల సీతారామ కల్యాణ మండపంలో ప్రపంచ జానపద జాతర–2017 ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జేసీ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. జన చైతన్యం కోసమే జానపదాలు పురుడు పోసుకున్నాయని అన్నారు. తానా సభకు ఎంపికైన కళాకారులను అభినందించారు. కళాకారులను సన్మానించారు. కళాకారులు ప్రదర్శించిన పలు రూపాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు సిద్దెల హుస్సేన్, జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శీలం శ్రీనివాసరావు, కేటీపీఎస్ సీనియల్ లేబర్ ఆఫీసర్ సామ్యూల్, ఉమ్మడి జానపద కళాకారులు సంఘం జిల్లా ఇంచార్జి పమ్మి రవి, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కొండల్‌రావు, తెలంగాణ సాంస్కృతిక సారధి కాంపల్లిబాలు, చర్ల నాగరాజు, కోటి పాల్గొన్నారు.





జానపద నృత్యాలను ప్రదర్శిస్తున్న కళాకారులు

జిల్లా విద్యావిభాగం నోడల్ అధికారిగా మాధవరావు



మాధవరావు

కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా విభాగం నోడల్ అధికారిగా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.మాధవరావు నియమితులయ్యారు. 2005 ప్రధానోపాధ్యాయుల బ్యాచ్‌కు చెందిన మాధవరావు గతంలో నాలుగు సంవత్సరాల పాటు భద్రాచలం మండల విద్యాశాఖాధికారిగా పనిచేశారు. మాధవరావు నియామకంపట్ల పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

'సివిల్స్' ప్రిలిమినరి పరీక్షకు ఉచిత శిక్షణ

ఖమ్మంమయూరిసెంటర్: టీఎస్ బీసీ స్టడీ సర్కిల్లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష రాసే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ జి.శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన అభ్యర్థులు శిక్షణ పొందాలంటే 28వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 10వ తేదీన దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తామని, పూర్తి సమాచారం కోసం 95738 59598 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నవరాత్రులపై నిఘా పెట్టండి

- ప్రణాళికాబద్ధంగా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేయాలి
- మతపరమైన ఇబ్బందులు రానీయొద్దు
- పోలీస్ అధికారుల సమావేశంలో ఎస్పీ అంబర్‌కిషోర్ ఝూ



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ అంబర్‌కిషోర్ ఝూ

కొత్తగూడెంక్రైం: గణేష్ నవరాత్రి ఉత్సవాలపై పోలీసుల నిఘా ఉండాలని, దొంగతనాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని ఎస్పీ అంబర్‌కిషోర్ ఝూ పోలీస్ అధికారులకు సూచించారు. నవరాత్రి ఉత్సవాలు, బక్రీద్ పండుగ నేపథ్యంలో బుధవారం కొత్తగూడెంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఎస్‌హెచ్‌ఓలు రోజుకు రెండుసార్లయినా సందర్శించాలని, దొంగతనాలు జరిగే ఆస్కారం ఉన్నందున రాత్రి సమయాల్లో పెట్రోలింగ్‌ను పెంచాలని అన్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా రౌడీషీటర్లను ముందుగానే బైండోవర్ చేయాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా కొత్తగూడెంతోపాటు పాల్వంచ, భద్రాచలం వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రధాన కూడళ్ల వద్ద సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. నవరాత్రుల సమయంలోనే బక్రీద్ పండుగ సైతం రానున్నందున మతపరమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఇందుకోసం మతపెద్దలను పిలిపించి మాట్లాడాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సునీల్‌దత్, కొత్తగూడెం, మణుగూరు డీఎస్పీలు సురేందర్‌రావు, అశోక్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, అడ్మిన్ ఆర్‌ఐకృష్ణ, ఆపరేషన్స్ ఆర్‌ఐ ప్రసాద్, ఎంటీఓ సోములు పాల్గొన్నారు.

'సాక్షి' ఫొటోజర్నలిస్ట్‌కు అవార్డుల పంట

ఒకే ఏడాదిలో రెండు రాష్ట్రస్థాయి అవార్డులు



ఎంపీ కవిత చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న దశరథ్‌రజ్వా



స్పీకర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న దశరథ్‌రజ్వా

కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 'సాక్షి' దినపత్రిక స్టాఫ్ ఫొటో జర్నలిస్ట్ దశరథ్‌రజ్వాకు అవార్డుల పంట పడింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఇటీవల నిర్వహించిన పోటీల్లో రాష్ట్రస్థాయిలో రెండు అవార్డులకు ఎంపికయ్యాడు. భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణా ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 'బెస్ట్ న్యూస్ పిక్చర్' విభాగంలో కన్సొలేషన్ బహుమతికి ఎంపికయ్యాడు. ఈ అవార్డును ఈ నెల 19న హైదరా బాద్‌లోని రవీంద్రభారతిలో జరి గిన కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ కల్వ కుంట్ల కవిత చేతుల మీదుగా అందుకున్నాడు. తెలంగాణ స్టేట్ ఫొటోజర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన పోటీల్లో ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా తృతీయ బహుమతిని పొందాడు. ఈ అవార్డును బుధవా రం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరి గిన కార్యక్రమంలో స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా అందుకున్నాడు. కాగా, దశరథ్‌రజ్వా గతంలోనూ తీసిన అనేక చిత్రాలకు పలు బహుమతులను అందుకున్నాడు. తెలంగాణ స్టేట్ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 2015, 2016లలో కన్సొలేషన్ బహుమతి, 2015లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నిర్వహించిన పోటీల్లో తృతీయ బహుమతిని పొందాడు. ఒకే ఏడాది రెండు రాష్ట్రస్థాయి అవార్డులను సాధించటం పట్ల ధశరథ్‌రజ్వాను పలువురు అభినందించారు.

జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు అభినందన

చర్ల: మండలానికి చెందిన ఖోఖో క్రీడాకారులు జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల ఆదివాసీ టీచర్స్ ఫెరడేషన్ హర్షం ప్రకటించింది. స్థానిక గణేష్‌నగర్‌లో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంఘం నాయకులు క్రీడాకారులను అభినందించారు. శాలువాలతో సత్కరించి వారికి ప్రోత్సాహకంగా రూ.5 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొండబోయిన దశరథం, జిల్లా ప్రధాన కార్యదర్శి జయబాబు, కోరం పూర్ణచందర్‌రావు, శేఖర్, శ్యామల సీతారామయ్య, సోయం ఆనందరావు, రమణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు చెక్కు అందజేస్తున్న దృశ్యం





అశ్వారావుపేట: పేరాయిగూడెం పంచాయతీ పరిధిలోని బండి సుబ్రహ్మణ్యం నగర్‌లో పంచాయతీ ఆధ్వర్యంలో రోడ్డుపై మట్టి పోయగా గుంతలు పడి అధ్వానంగా తయారైంది. దీనికి తోడు వీధి దీపాలు కూడా లేకపోవడంతో చీకట్లో మురికి గుంతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9848264234

ప్రైవేటు వద్దు..ప్రభుత్వమే ముద్దు

- ములకలపల్లి జూనియర్ కళాశాలలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య
- అధ్యాపకుల ప్రోత్సాహంతో ఉత్తమ ఫలితాలు

ములకలపల్లి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య పెంచుకుంటూ పోతున్నారు. కళాశాలలో చదువుతున్నది గిరిజనులు, నిరుపేద విద్యార్థులైనప్పటికీ చదువుల్లో మాత్రం గొప్ప పేరు తెచ్చుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో పాటుగా, కళాశాలలో చదివిన విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు రావడంతో ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. దీనికి తోడుగా కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా బోధనా వసతులు కల్పించటంతో ప్రమాణాలు మెరుగుపడి కళాశాల గొప్పపేరు సంపాదించుకుంటుంది. అదే విధంగా అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రుల కృషి, పట్టుదల విద్యార్థుల ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నాయి. కళాశాలలో చదివే విద్యార్థులకు రూ.5 వేలు స్కాలర్‌షిప్, లైబ్రరీ, వంటి సౌకర్యాలు ఉండటంతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగింది. దీనికి తోడుగా కళాశాల ప్రాంగణంలో పచ్చని చెట్లు, విశాలమైన క్రీడామైదానం వల్ల కళాశాలలో చేరేందుకు మక్కువ చూపుతున్నారు.

పెరిగిన విద్యార్థుల సంఖ్య....

గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగింది. గత సంవత్సరం ఫస్ట్ ఇయర్‌లో 95 మంది కళాశాలలో చేరగా, ఈ సంవత్సరం 164 మంది విద్యార్థులు చేరారు. గత ఏడాదిలో ద్వితీయ సంవత్సరం సీఈసీ చదివిన ఇర్పా శేఖర్‌కు 840 సంపాదించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. ఫస్ట్ ఇయర్‌లో ఎంపీసీ చదువున్న ఇర్పా వంశీ 440 మర్కులు సంపాదించి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. దీంతో విద్యార్థుల సంఖ్య ఘణనీయంగా పెరిగింది.



ములకలపల్లి జూనియర్ కళాశాల

విద్యార్థులు మాకు సహకరిస్తున్నారు



విద్యార్థులంతా అధ్యాపకులకు సహకరిస్తున్నారు. సమయ పాలన పాటిస్తూ చెప్పిన పాఠాలను, ఇంపార్టెంట్ విషయాలను చక్కగా అర్థం చేసుకుంటున్నారు. అధ్యాపక సిబ్బంది కూడా విద్యార్థులకు అనుగుణంగా విద్యా బోధన చేస్తున్నారు. దీంతో విద్యార్థుల్లో ప్రతిభ బయటపడుతుంది.

\- హెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్

విద్యా బోధన చక్కగా ఉంటుంది



అధ్యాపకులు మాకు పాఠాలను చక్కగా వివరించి చెబుతున్నారు. నేను నాతోటి విద్యార్థులంతా అధ్యాపకులు చెబుతున్న సూచనలు పాటిస్తూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాం. నేను ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మర్కులకు 440 మార్కులు సంపాదించాను.

\- ఇర్పా వంశీ, విద్యార్థి

అధిక మార్కులు సంపాదించాను



ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు సంవత్సరాలు చదువుకున్నాను. అక్కడ సీఈసీ గ్రూపు తీసుకుని అధ్యాపకుల ప్రోత్సాహం మేరకు వారు చెప్పిన సూచనలు పాటిస్తూ, ఎంతో కష్టపడి చదివి 814 మార్కులు సంపాదించి కళాశాల టాపర్‌గా నిలిచాను.

\- ఇర్పా శేఖర్, విద్యార్థి

న్యూస్‌బాక్స్

చెక్కులు పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట: సీఎం రిలీఫ్ ఫండ్, ఇన్సూరెన్స్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకుని మరణించిన అచ్యుతాపురం గ్రామవాసి తెల్లమేకల వెంకటేశ్వరరావు భార్య పోలమ్మకు రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును, అశ్వారావుపేటకు చెందిన కర్నూరపు హరీష్‌కు మంజూరైన రూ.24వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును హరీష్ తల్లి నాగరత్నంకు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే అందజేశారు.

టీ–మాస్ సభను జయప్రదం చేయండి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

ములకలపల్లి: ఈనెల 26వ తేదీన కొత్తగూడెంలో జరిగే టీ–మాస్ ఆవిర్భావ మహాసభను సామాజిక ప్రజాసంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని టీ మాస్ ఫోరం జిల్లా నాయకుడు అన్నవరపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన ములకలపల్లిలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ప్రజలను మభ్యపెట్టి, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కుటుంబ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. పలు సమస్యలపై జరిగే సభకు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో టీజేఏసీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్‌కె. నబీసాహెబ్, నాయకులు వెంకటేశ్వర్లు, నాగభూషణం, వెంకన్న,రాములు, నాగేశ్వరావు, పాల్గొన్నారు.

మాధవ్ సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న కాసాని అయిలయ్య

ములకలపల్లి: మండల కేంద్రమైన ములకలపల్లిలో అమరజీవి చేడే మాధవ్ 15వ వర్ధంతిని సీపీఎం కార్యాలయంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని అయిలయ్య మాట్లాడుతూ...చేడే మాధవ్ గిరిజనుల కోసం బడుగు బలహీన వర్గాలు, పేదలు సాగుచేసు కుంటున్న భూముల కోసం ఎన్నో పోరాటాలు చేసారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని, మంచి పనుల గుర్తి గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తానం రవిందర్, ఊకంటి రవికుమార్, పొడియం వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, గౌరి నాగేశ్వరావు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్ట్‌తో భూములు సస్యశ్యామలం



గుర్రాయిగూడెంలో పర్యటిస్తున్న రాములు

చంద్రుగొండ: సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణంతో జిల్లాలోని వ్యవసాయ భూములన్నీ సస్యశ్యామలం అవుతాయని భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు అన్నారు. మండలంలోని గుర్రాయిగూడెంలో బుధవారం పర్యటించిన ఆయన కాలువ కోసం భూసేకరణ ప్రక్రియను పరిశీలించారు. గుర్రాయిగూడెంలో పంచాయతీలో మొత్తం 66 ఎకరాల భూమిని సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. బాధిత రైతులందరికి ప్రభుత్వం పరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ కనకదుర్గ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కోతులను నివారించాలి..



దమ్మపేట: పట్టణంలో కోతులు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటి నివారణకు పంచాయతీ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. కోతులు ఇళ్లల్లోకి వచ్చి మరి వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. చిన్న పిల్లలున్న ఇళ్లల్లో వారు భయంగా ఉండాల్సిన పరిస్థితి ఉంది. రోడ్డుపై నడిచి వెళ్లాలన్నా, వాహనాలపై తిరగాలన్నా కొంత ఇబ్బంది కరంగానే ఉంది. పిల్ల చేతిలో తినే పదార్థాలను సైతం లాక్కొని వెళ్తున్నాయి. వెంటనే పంచాయతీ అధికారులు వీటి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

బొల్లిన రవికుమార్, దమ్మపేట



వెండితెర



తెలుగు

జయజానకినాయక: వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30; బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30; **ఫిదా:** శ్రీబాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30. **వాసుకి:** శ్రీనివాస (సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30. **నేనేరాజు నేనేమంత్రి:** సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30, **గౌతంనంద:** శ్రీసాయి బాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30, **వైశాఖం:** కృష్ణా(సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30,

ఒరిగిపోతున్నా..జాగ్రత్త సుమా.!

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని మొద్దులమడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. మొద్దులమడ అటవీ ప్రాంతంలో రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ఇటివల కురిసిన వర్షాలతో భూమి కోతకు గురై సగం వరకు ఒరిగిపోయింది. దీంతో ఈ విద్యుత్ స్తంభం రోడ్డుపై కూలేందుకు సిద్ధంగా ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. ఈ రహదారి గుండా నిత్యం వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. ఆ సమయంలో స్తంభం పడిపోతే ఏలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనాదారులు, పాదచారులు భయందోళన చెందుతున్నారు.



నేడు అవగాహన సదస్సు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామ పంచాయతీలోని రెడ్డి గూడెంలో నేడు (గురువారం) కొండరెడ్లకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ఏఓ తాతారావు తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ..చిరు ధాన్యాల సాగు, వ్యవసాయ యంత్రాలపై కొండరెడ్లకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కొండరెడ్ల రైతులంతా హాజరు కావాలని కోరారు. సదస్సులో వ్యవసాయ శాఖ అధికారులు, ఐటీడీఏ అధికారులు హాజరై వివరిస్తారన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ

అశ్వారావుపేట: లయన్స్‌క్లబ్ అశ్వారావుపేట ఆధ్వర్యంలో బుధవారం అశ్వారావుపేటలో మట్టి వినాయక విగ్రహాలను స్థానిక సీఐ రవికుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

పేద గిరిజనులకు ఇళ్ల స్థలాల పంపిణీ

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని మర్రిగూడెం గ్రామంలో 35 గిరిజన పేద కుటుంబాలకు బుధవారం ఇళ్ల స్థలాలను పంపిణీ చేశారు. అన్నపురెడ్డిపల్లికి చెందిన భూస్వామి కాళ్లూరి రుక్మాంగధరరావు కుమారుడు కాళ్లూరి పవన్ బాబు ఆరెకరాల పట్టా భూమిని గిరిజనులకు దానం చేశారు. దానపత్రాలను మాజీమంత్రి జలగం ప్రసాదరావు బాధితులకు అందించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పర్సా వెంకట్ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు సంఘం ఏర్పాటు

టీ– మాస్‌ఫోరం ఆహ్వాన సంఘం నేత పిట్టల రవి

దమ్మపేట: ప్రపంచీకరణ నేపథ్యంతో కేంద్రంలో మోదీ పాలన, రాష్ట్రంలో కుటుంబ పాలనలతో తెలంగాణలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నీరుగారుతున్నాయని టీ మాస్ ఫోరం జిల్లా ఆహ్వాన సంఘం కమిటీ నాయకుడు పిట్టల రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 26న జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో నిర్వహించే టీ మాస్ ఫోరం జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం టీ మాస్ ఫోరం సన్నాహక సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పాలక ప్రభుత్వాల పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెరగకపోగా, రోజురోజుకు అప్రజాస్వామిక ఫాసిస్టు ధోరణులు ముందుకు వస్తున్నాయని, నియంతృత్వ ధోరణలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం, ఈ వేదిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కాలనే లక్ష్యంతో టీ మాస్ ఫోరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సదస్సులో ఆదివాసీ, ఎమ్మార్పీఎస్, కుమ్మర, గౌడ సంఘాల నుంచి కొర్సా వెంకటేష్‌దొర, కారం శ్రీరాములు, వాసం శ్రీనివాసరావు, గడ్డం వెంకటేశ్వరరావు, పెనుబల్లి నానారావు, రావుల శోభన్‌బాబు, పానుగంటి చిట్టిబాబు, తిరువీధుల జేమ్స్, కాంతారావు, అంబేడ్కర్ యువజన సంఘం నుంచి మత్తే వెంకటేశ్వరరావు, వాల్మీకి సంఘం నేత భోగి సత్యం, కుమ్మరి సంఘం అధ్యక్షుడు గంగాధర శ్రీనివాసరావు, మైనార్టీ సంఘం నాయకుడు గోరే, సీపీఎం ప్రజా సంఘాల నాయకులు మోరంపూడి పుల్లారావు, దొడ్డా లక్ష్మీనారాయణ, పిల్లి నాయుడు, యంగ్రాతి అప్పారావు, మోరంపూడి శ్రీనివాసరావు, విశ్వనాధం, శ్రీను పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న పిట్టల రవి

చిన్నారులను ఆశీర్వదించిన ట్రైకార్ చైర్మన్ తాటి

చంద్రుగొండ: టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భోజ్యానాయక్ మనుమలు చింటు, చిన్నులను ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. పాల్వంచ సమీపంలో పెద్దమ్మతల్లి ఆలయం వద్ద చిన్నారులకు నిర్వహించిన శుభకార్యంలో తాటితో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ గడిపెల్లి కవిత, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాళ్ళూరి వెంటేశ్వరరావు, సీపీఎం, సీపీఐ పార్టీల జిల్లా కార్యదర్శులు కాసాని ఐలయ్య, ఎస్కే సాబీర్‌పాష, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ బోయినపల్లి సుధాకర్‌రావు, జెడ్పీటీసీ సభ్యులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి ఎడవల్లి పరామర్శ

చంద్రుగొండ: కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేములు వెంకటేశ్వర్లును ఆ పార్టీ జిల్లా నాయకుడు ఎడవల్లి కృష్ణ బుధవారం పరామర్శించారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైయ్యారు. ఈ క్రమంలో యడవల్లి చంద్రుగొండలోని వెంకటేశ్వర్లు ఇంటికి వచ్చిన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామారావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని టీడీపీ ధర్నా

చంద్రుగొండ: ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, అర్హులందరికి డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందించారు. ఆందోళనలో పార్టీ నాయకులు రసూల్, సత్యనారాయణ, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకూ పోరాటం



మాట్లాడుతున్న సున్నం నాగేశ్వరరావు

అశ్వారావుపేటరూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని ఏటీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని నారాయణపురం, నారాయణపురం కాలనీ, బచ్చువారిగూడెం, జెట్టివారిగూడెం, పెదవాగు ప్రాజెక్టు, కోయ రంగాపురం, నందిపాడు, కుడుములపాడు, ఆసుపాక, ఆసుపాక కాలనీ గ్రామాల్లోని పాఠశాలల్లో బుధవారం ఏటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఐటీడీఏ విభాగంలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్‌లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసే వరకు పోరాటాలు చేస్తామన్నారు. ఈనెల 28న భద్రాచలం ఐటీడీఏ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టుతున్నట్లు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, కిరణ్‌కుమార్, రవికుమార్,శ్రీను,బాబురావు,రామిరెడ్డి, చలమారావులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సెలవుల నోటీస్

చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. చంద్రుగొండలోని ఎంఈఓ కార్యాలయానికి చేరుకున్న ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులంతా సామూహిక సెలవులు పెట్టనున్నట్లు నాయకులు ఎంఈఓ సత్యనారాయణకు నోటీస్ అందించారు. కార్యక్రమాల్లో నాయకులు అగ్గి రాము, బి రతన్‌సింగ్, జి వెంకన్న, బీ చందూలాల్, బాబులాల్, దేవరాం పాల్గొన్నారు.

మొండివర్రె కాలనీలో తహసీల్దార్ విచారణ

దమ్మపేట: మండల పరిధిలోని మొండివర్రె కాలనీలో బుధవారం దమ్మపేట తహసీల్దార్ ఎం భద్రకాళి విచారణ చేపట్టారు. మొండివర్రె కాలనీలో ఏర్పాటు చేసిన కోళ్లఫారం వల్ల తాము అనారోగ్యాలకు గురువుతున్నామని అక్కడి ప్రజలు సోమవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన విషయం విధతమే. దీనిపై బుధవారం తహసీల్దార్ భద్రకాళి అక్కడికి వెళ్లి విచారణ చేపట్టారు.

వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

అశ్వారావుపేటరూరల్: క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యుడు బి.ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని వినాయకపురం పీహెచ్‌సీలో బుధవారం సాయంత్రం సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్క సిబ్బంది ఉన్నతాధికారులు కేటాయించిన నెల వారి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ప్రాణాంతకమైన మలేరియా, డెంగీ జ్వరాలు ప్రభలే అవకాశాలు ఉంటాయని వీటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, సీహెచ్ఓ రేణుకాదేవి, పీహెచ్ఎన్ నళిని, హెవీలు రాణి, హెచ్ఈఓ రాజు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

జలకం ప్రవీణ్‌కుమార్
అంశం: గణపతి ఉత్సవాల నిర్వహణ
ఎస్ఐ, దమ్మపేట



ప్రశ్న: మండలంలో ఈ ఏడాది ఎన్ని చోట్ల గణపతి ఉత్సవాలకు అనుమతులున్నాయి.?

జవాబు: గతేడాది మండలం మొత్తం 73 చోట్ల గణపతి ఉత్సవాలు నిర్వహించారు.
ఈ ఏడాది 95 చోట్ల నిర్వహిస్తారని అంచానా.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని చోట్ల ఉత్సవాలకు పోలీసుల అనుమతి తీసుకున్నారు.?

జవాబు: మండలంలో ఇప్పటి వరకు 10 చోట్ల అనుమతులు తీసుకున్నారు. గురువారం సాయంత్రానికి అన్నిచోట్ల అనుమతులు తీసుకోవాలి అనుమతి తీసుకోకుండా నిర్వహిస్తే వారిపై చర్యలు తప్పవు.

ప్రశ్న: ఈ సారి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పోలీసులు నిబంధనలు కఠినతరం చేశారని నిర్వాహకులు అంటున్నారు.?

జవాబు: కఠినతమేముంది. రాత్రి 10 గంటలకు పూజా, సాంస్కృతిక కార్యక్రమాలు ముగించమన్నాం. లక్కీడ్రాలు నిర్వహించకూడదని చెప్పాం. ఊరేగింపులో డీజే సౌండ్ సిస్టం వాడొద్దు అన్నాం.

ప్రశ్న: ఉత్సవాల్లో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలుంటాయా.?

జవాబు: ఉత్సవాల్లో పోలీసుల నిబంధనలు అతిక్రమించినట్లు తమ దృష్టికి వస్తే వారిపై తప్పక చట్టపరమైన చర్యలుంటాయి.

- దమ్మపేట



భద్రాచలంఅర్బన్: పట్టణంలోని క్రాంతి ఐటీఐ సమీపంలోని గాంధీనగర్ రెండో వీధిలో డ్రెయినేజీ నిర్మించకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై పారుతుంది. దీంతో అటుగా తిరిగే ప్రజలకు ఎంతో ఇబ్బందిగా ఉంటుంది. దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ వారు డ్రెయిన్లు నిర్మించి, ఉన్న డ్రెయినేజీల పూడిక తీయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పంపిన వారు: కె.భాస్కరరావు గాంధీనగర్ రెండో వీధి, భద్రాచలం.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

చెత్తలోకి...చెత్త రిక్షాలు

- వాటిపై పర్యవేక్షణ కరువు.....
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

దుమ్ముగూడెం:

స్వచ్ఛ భారత్ లక్ష్యంతో ప్రతీ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యం నిర్మూలనకు ఎంతో వ్యయం చేసి గ్రామాలలో వ్యర్థ పదార్థాలను చెత్తను డంప్ యార్డులకు తరలించేందుకు రిక్షాలను పంపిణీ చేసింది. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో జనాభా ప్రాతిపదికన రిక్షాలను గత ఏడాది క్రితం పంపిణీ చేశారు. దీంతో దుమ్ముగూడెం పంచాయతీలో మూడు రిక్షాలు,

ఈఓఆర్డీ వెంకటేశ్వర్లు వివరణ:



ప్రతీ గ్రామం పంచాయతీకి ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా రిక్షాలు అందజేసిన మాట వాస్తవమే, వాటి నిర్వహణ కోసం సిబ్బందిని ఏర్పాటు చేయలేదు. దీంతో రిక్షాల ద్వారా చెత్తను బయటకు తరలించలేక పోతున్నారు.

అదే విధంగా మండలంలో 21 పంచాయతీలు ఉండగా ఒకొక్క పంచాయతీకి గాను రెండు నుంచి మూడు రిక్షాలను పంపిణీ చేశారు. అప్పటి నుంచి ఆ రిక్షాలు ఏశాఖ నుంచి వచ్చాయో ఇప్పటి వరకు పంచాయతీ సిబ్బందికి తెలియని పరిస్థితి. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టిన అనంతరం గ్రామాలలో ఎటువంటి చెత్తా, వ్యర్థ పదార్థాల నిల్వ ఉండరాదనే ఉద్దేశ్యంతో రిక్షాలను సరఫరా చేశారు. అధికారుల నిర్లక్ష్యం, పంచాయతీ సిబ్బందికి అవగాహన లోపంతో లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన రిక్షాలు మూలన పడ్డాయి. మండలంలో కమలాపురం పంచాయతీలో ఒక రిక్షా తుప్పు పట్టి ముళ్ల పొదలలోనే శిథిలమైంది. మరో రిక్షా కొత్తపల్లి పంచాయతీలో టైర్లలో గాలిలేక నిరుపయోగంగా



కొత్తపల్లి పంచాయతీలో నిరుపయోగంగా ఉన్న రిక్షా
(ఇన్‌సెట్)పెదకమలాపురంలో ముళ్లపొదలలో శిథిలమైన రిక్షా

ఉంది. అదే విధంగా అన్ని పంచాయతీలలో రిక్షాలు శిథిలావస్థకు చేరాయి. ఒక పర్ణశాల పంచాయతీలో మాత్రం అంతంత మాత్రంగా వినియోగిస్తున్నారు. దీంతో ప్రభుత్వ స్వచ్ఛ భారత్ లక్ష్యం నీరు గారుతుంది.

రిక్షాలు ఇచ్చారు సిబ్బంది జాడేది..?

ప్రభుత్వ స్వచ్ఛ భారత్‌లో భాగంగా పంచాయతీలకు సరఫరా చేశారు. కాగా ఏజెన్సీ ప్రాంతంలోని పంచాయతీలలో సిబ్బంది కొరత ఎక్కువగా ఉంది. చెత్తను తొలగించడానికి రిక్షాలు ఏర్పాటు చేశారే తప్ప సిబ్బందిని నియమించలేదు. దీంతో రిక్షాలు మూలన పడ్డాయి.

న్యూస్‌బాక్స్

ఇంటర్‌లో కొత్త కోర్సులను ప్రవేశపెట్టిన మంత్రికి కృతజ్ఞతలు

భద్రాచలంటౌన్: ఇంటర్మీడియట్‌లో ఒకేషనల్ కోర్సులను బలోపేతం చేయడమే కాకుండా కొత్త కోర్సులను ప్రవేశపెట్టి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పర్చాలని సంకల్పించిన ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరికి తెలంగాణ ఒకేషనల్ కాలేజేస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఒకేషనల్ కోర్సులు చేస్తున్న కొన్ని వేల మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించే విషయంలో ఉన్న అవరోధాలను అధిగమించేందుకు సత్వరమే కమిటీని ఏర్పాటు చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరం అప్రెంటీస్ మేళా ఏర్పాటు చేయనందున, కొన్ని వేల మంది విద్యార్థులు మేళాకై ఆశగా ఎదురుచూస్తున్నారని, కావున మంత్రి వర్యులు ఈ విషయంలో చొరవ తీసుకొని మేళాను తక్షణమే ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఆర్టీసీ జేడీ



రామయ్య సన్నిధిలో ఆర్టీసీ విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్, ఆర్ఎం

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని బుధవారం తెలంగాణ ఆర్టీసీ విజిలెన్స్ డైరెక్టర్ వెంకటరావు, ఆర్ఎం శివకుమార్‌లు దర్శించుకున్నారు. ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి, అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ లక్ష్మీ తాయారమ్మ వారిని, అభయాంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మ్యూజియంను సందర్శించారు. కార్యక్రమంలో ఆయన వెంట భద్రాచలం ఆర్టీసీ డీఎం నామా నర్సింహా, అల్లం నాగేశ్వరరావులు ఉన్నారు.

గణేష్ ఉత్సవాలను నిబంధనల మేరకే నిర్వహించాలి

- డీజేలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించం
- బాణాసంచా కాల్చవద్దు
- పట్టణ సీఐ బీ శ్రీనివాసులు



సీఐ శ్రీనివాసులు

భద్రాచలంటౌన్: గణేష్ నవ రాత్రి ఉత్సవాలను నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని భద్రాచలం పట్టణ సీఐ బీ శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన సాక్షితో ముచ్చటించారు. డీజే సౌండ్ సిస్టమ్‌కు అనుమతి లేదని, బాణాసంచా కూడా కాల్చరాదన్నారు. భద్రాచలం పట్టణంలో పరిధిలో గణేష్ ఉత్సవాలు నిర్వహించే కమిటీలు తప్పనిసరిగా ఏఎస్పీ వద్ద నుంచి పర్మిషన్‌తీసుకోవాలని, మైక్ పర్మిషన్‌తో పాటు, విద్యుత్ శాఖ నుంచి కూడా అనుమతి తీసుకోవాలన్నారు. కాలనీలల్లో విగ్రహాలను ప్రతిష్టించే ప్రదేశం, నిమజ్జనం ఏ తేదీన, ఏ సమయంలో నిమజ్జనం చేస్తారో అనే విషయాన్ని పోలీసు వారికి ముందుగానే సమాచారమివ్వాలన్నారు. నవరాత్రులు నిర్వహించే ప్రదేశంలో మద్యం సేవించడం లాంటి పనులు చేయకూడదన్నారు. కమిటీ వారు సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకు మాత్రమే మైక్‌ను ఉపయోగించాలని, పరిమితి మించి సౌండ్‌ను పెట్టరాదన్నారు. నవరాత్రులు జరిగే ప్రదేశంలో ఏ సంఘటన జరిగినా నిర్వాహకులే బాధ్యత వహించాలన్నారు. లాంచీ మీద ఎవరూ ఎక్కకూడదన్నారు. గోదావరిలో స్నానం చేసేటపుడు ఎక్కువ లోతుకు వెళ్లకుండా దేవస్థానం వారు ఏర్పాటు చేసిన నిర్ణీత ప్రదేశాల్లో మాత్రమే స్నానం చేయాలని, వాహనాలకు పార్కింగ్ బ్రిడ్జి పాయింట్ వద్ద, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేశామన్నారు. బక్రీద్ పండగ కూడా ఈ వారంలోనే రావడంతో ముస్లింలకు సహకరించాలన్నారు.

షయారోబానో పోరాటం మహిళా లోకానికే స్ఫూర్తి



మాట్లాడుతున్న మర్లపాటి రేణుక

భద్రాచలంటౌన్: షయారోబానో పోరాటం మహిళా లోకానికే స్ఫూర్తి అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కమిటీ అధ్యక్షురాలు మర్లపాటి రేణుక అన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మూడు సార్లు తలాఖ్ చెప్పడం ద్వారా ముస్లిం మహిళలకు విడాకులిచ్చే పద్ధతి రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అభినందనీయమన్నారు. త్రిపుల్ తలాఖ్ మహిళల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే అని స్పీడ్‌పోస్టు, వాట్సాప్, కొరియర్ ద్వారా విడాకులు ఇవ్వడం దారుణమైన విషయమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నా, ఇటువంటి సంఘటనలు మహిళలకు ఆవేదనకు గురి చేస్తున్నాయన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడె ఈ అసమానతలు పోతాయన్నారు. ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఉస్తేల జ్యోతి, బెల్లకొండ కుసుమ, డి.లక్ష్మి, సున్నం గంగ, సక్కుబాయి, మడివి లక్ష్మి, నాదెళ్ల లీలావతి, పుణ్యవతి, అన్నపూర్ణ, నూక రత్నం పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



పర్ణశాల: మండలంలోని పెద్దనల్లబల్లి ప్రధాన రహదారి నుంచి గౌరారం వెళ్లె రహదారి పూర్తిగా ధ్వంసం అయింది. ఛత్తీస్‌గఢ్‌కు భారీ వాహనాలతో రోడ్డు నిర్మాణ సామగ్రి తరలిస్తుండడంతో రోడ్డు పూర్తిగా గుంతలు పడిపోయింది. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించాలి.

నరేష్, పెద్దనల్లబల్లి, పర్ణశాల

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పర్ణశాల: మండల పరిధిలోని ముసలమడుగు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాలయ్యాయి. వివరాల ప్రకారం గోవిందపురం గ్రామానికి చెందిన కొమర బుజ్జి, సత్తిబాబులు చర్ల నుంచి వస్తుండగా ముసలమడుగు గ్రామ శివారులో మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి ఎదురుగా ఉన్న కల్వర్టును ఢీ కొట్టారు. గాయాలపాలైన ఇద్దరినీ 108 ద్వారా పర్ణశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రి తరలించారు.

12



మన భద్రాచలం

సాక్షి

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | ఆగస్టు | 24 | 2017

వెండితెర



ఫిదా
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.30, 6.00, 9.00.
నేనే రాజు.. నేనే మంత్రి
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
జయ జానకీ నాయక
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.



ఈ షెడ్డులో వంట చేసేదెట్లా...

దుమ్ముగూడెం: మండలంలోని అచ్యుతాపురం ప్రాథమిక పాఠశాలలో వంట షెడ్డు అధ్వానంగా ఉంది. ఈ షెడ్డును చూస్తే పందుల పాకను తలపిస్తోంది. రెండు రోజులుగా కురిసిన వర్షానికి పాక మొత్తం కురిసి బురదమయంగా తయారైంది. సోమవారం ఆ పాకలో వంట చేయడానికి కూడా వీలు లేక పోవడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇంటి వద్దే వంట చేసి విద్యార్థులకు వండి పెడుతుంది. ఇలాగే గత కొన్ని నెలల నుంచి కట్టెల పొయ్యిపై వంట చేస్తూ మధ్యాహ్న కార్మికురాలు అనేక ఇబ్బందులు పడుతోంది. ఇక నైనా అధికారులు స్పందిస్తారా....

Zone Guide

ఏఐవైఎఫ్ మండల కమిటీ ఎన్నిక



నూతన కమిటీలో ఎన్నికైన బొల్లోజు వేణు, మట్టా నర్సింహారావు, తాటిపూడి రమేష్

దుమ్ముగూడెం: ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడిగా బొల్లోజు వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో లక్ష్మీనగరంలోని సీపీఐ కార్యాలయంలో ఆ సంఘం సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా బొల్లోజు వేణు, అధ్యక్షుడిగా మట్టా నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా తాటిపూడి రమేష్‌లతో పాటు 21 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని, సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి నోముల రామిరెడ్డి, వర్సా గౌరయ్య, సత్తిబాబు, శ్రీను, వీరాస్వామి, సతీష్, శివ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు

భద్రాచలంటౌన్: పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలని భద్రాచలం ఏఎస్పీ సునీల్‌దత్ అన్నారు. బుధవారం రోటరీ, లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని రోటరీ బస్టాండ్ నందు నిర్వహించిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన చెరువులు, నదులు కలుషితమవుతాయని, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న రోటరీ, లయన్స్‌క్లబ్‌లను అభినందించారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ఆరాధించాలని, 2వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు బూసిరెడ్డి శంకరరెడ్డి, మాధవరెడ్డి, వైఎస్సీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దామెర్ల రేవతి, జీఎస్ శంకరరావు, పలివెల రవికుమార్, దామోదర్‌రెడ్డి, రూపా స్కూల్ కరస్పాండెంట్ మహాలక్ష్మీ, బీ వెంకటరెడ్డి, జక్కం ప్రసాద్, భూపతి, దివ్య స్కూల్ కరస్పాండెంట్ రమణ, కడాలి నాగరాజు, ఎస్ చైతన్య, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఏఎస్పీ సునీల్‌దత్

ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

చర్ల: మండల కేంద్రంలోని ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో చర్ల మండల వైద్యాధికారి డాక్టర్ పర్శియానాయక్ ఆశ్రమ పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురు విద్యార్థులకు జ్వరాలు ఉండడంతో వారి నుంచి రక్త నమూనాలు తీసుకున్నారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. శిబిరంలో హెచ్‌ఈఓ బాబూరావు, స్టాఫ్‌నర్స్ వరలక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ నర్సింహారావు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రాలను పీహెచ్‌సీలకు సర్దుబాటు

దుమ్ముగూడెం: వివిధ పీహెచ్‌సీలలో గల ఆరోగ్య ఉపకేంద్రాలను కొన్ని పీహెచ్‌సీలకు సర్దుబాటు చేసినట్లు డాక్టర్ నరేష్‌కుమార్ తెలిపారు. మండలంలో ములకపాడు పీహెచ్‌సీలో బుధవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దయానందస్వామి ఆదేశాల మేరకు ఆరోగ్య ఉపకేంద్రాలను పీహెచ్‌సీలకు సర్దుబాటు చేశామన్నారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలను పర్ణశాల పీహెచ్‌సీకి, మారాయిగూడెం, లచ్చిగూడెం ఆరోగ్య ఉపకేంద్రాలను దుమ్ముగూడెం పీహెచ్‌సీకి, భద్రాచలంలో ఉన్న 8 ఆరోగ్య ఉపకేంద్రాలను నర్సాపురానికి సర్దుబాటు చేశామన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు నేటి నుంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నరేష్‌కుమార్, డాక్టర్ రవీందర్‌నాయక్, రవితేజలు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌కు పతనం తప్పదు

దుమ్ముగూడెం: రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు విస్మరించి ప్రభుత్వ పాలన సాగిస్తుందని, రాబోయే రోజులలో రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వ పతనం తప్పదని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బల్లా సాయికుమార్ అన్నారు. మండలంలో లక్ష్మీనగరంలో సీపీఐ కార్యాలయంలో బుధవారం మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ల గడుస్తున్నా యువతకు ఒరిగిందేమీ లేదని, ఎన్నికల హామీలో యువతకు లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు.

సీపీఎస్ విధానం రద్దు కోరుతూ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

చర్ల: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని కోరుతూ ప్రచురించిన వాల్‌పోస్టర్లను బుధవారం తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జవాన్‌రావు మాట్లాడారు. సెప్టెంబర్ 1న కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు కోరుతూ చేపట్టే ఆందోళనలలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడంతో పాటు కొత్తగూడెంలో జరిగే ర్యాలీ ధర్నాలకు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీమోహన్, ఏటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ జయబాబు, టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల అధ్యక్షుడు ఏ గణేష్ నాయకులు యాదగిరి, బాలకృష్ణ, నాగేశ్వరావు, బోసు, పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

భద్రాచలంటౌన్: దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా ములకలపల్లి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. బుధవారం దళిత హక్కుల పోరాట సమితి పట్టణ కమిటీ ఎన్నికను స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. కార్యదర్శిగా గాడిద భాస్కర్, ఉపాధ్యక్షులుగా బీ రాంబాబు, వై జగన్, సహాయ కార్యదర్శులుగా బాడబి, కె.నాగరాజులతో పాటు గౌరవ అధ్యక్షుడిగా పండా సత్యానంద్, కార్యవర్గ సభ్యులుగా గుమ్మడి రాజు, దినేష్, వెంకటేష్, కౌన్సిల్ సభ్యులుగా డి.వెంకటమ్మ, ఆర్ రామకృష్ణ, జీ నాగరాజు, డీ భాస్కర్, వై రామకృష్ణ, సుశీల, సోము పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

భద్రాచలంటౌన్: తెలంగాణలో ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తన్‌జీమ్ ఈ ఇన్సాఫ్ జిల్లా కన్వీనర్ ఎండీ అస్లాం అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఇన్సాఫ్ భద్రాచలం పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ముస్లింలు వెనకబడి ఉన్నారని వారి అభివృద్ధి, ఉపాధి అవకాశాల కొరకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. పట్టణంలో నిరుపయోగంగా ఉన్న షాదీఖానాను ఉపయోగంలోకి తీసుకురావాలని, మైనార్టీ గురుకులాన్ని భద్రాచలంలో ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఇన్సాఫ్ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా ఎండీ సుభాని, ప్రధాన కార్యదర్శిగా ఎస్కె అబ్దుల్ ఖాదర్, గౌరవ అధ్యక్షుడిగా మహ్మద్ పాషలను ఎన్నుకున్నారు.

ఇంటర్వ్యూ

వేణు

అంశం : దీన్‌దయాళ్ స్కీం

ట్రాన్స్‌కో ఏఈ, చర్ల



ప్రశ్న: పేదలు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారి కోసం విద్యుత్‌శాఖ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏమిటి ?

జవాబు: పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారి కోసం ప్రభుత్వం దీన్ దయాళ్ ఉజ్వల్ జ్యోతి అనే ప్రత్యేకమైన స్కీంను ఏర్పాటు చేసింది. దీని వల్ల పేదలకు కేవలం రూ.125 లకే విద్యుత్ సౌకర్యం కలుగుతుంది.

ప్రశ్న: దీనికి దరఖాస్తు చేసుకోవడం ఎలా ?

జవాబు: ఈ పథకం ద్వారా అర్హులైన పేదలు ఇంటి పన్ను, ఆధార్‌కార్డ్, ఒక పాస్‌పోర్ట్ ఫొటోను తీసుకొని నేరుగా తమ కార్యాలయానికి వచ్చి కేవలం రూ.125 మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. దీనికి సంబంధించి కార్యాలయంలో రశీదు ఇస్తారు.

ప్రశ్న: గతంలో ఈ స్కీం కింద ఎవరికైనా విద్యుత్ సౌకర్యం కల్పించారా... ఆ వివరాలు ?

జవాబు: ఈ స్కీం కింద మొదటి దశలో 146 మంది డబ్బులు చెల్లించారు. వారిని క్షేత్ర స్థాయిలో సర్వే చేసి వారికి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రెండో దశలో మరి కొందరికి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు రూ.125 కట్టించుకుంటున్నాం.

ప్రశ్న: ఈ స్కీంలో నియమ నిబంధనలు ఏమిటి ?

జవాబు: ఈ స్కీంలో నిరుపేదలై ఉండాలి. విద్యుత్ లైన్ ఉన్నా లేకున్నా పర్వాలేదు. ఎంత దూరమైనా ప్రభుత్వం నుంచే విద్యుత్ లైన్ వేసి విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం.

- చర్ల




సీసీ రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

బూర్గంపాడు: నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలోని ఈగ వెంకయ్య బజార్‌లో డ్రెయినేజీ పూడిపోయి వర్షం నీరు ఇళ్లలోకి చేరుతోంది. వర్షం కురిస్తే సీసీ రోడ్డుపై మోకాళ్లలోతు నీళ్లు నిలుస్తున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు, పాలకులు స్పందించి డ్రెయినేజీలో పూడిక తీయించాలి.

పంపినవారు...
గాదె వెంకటరెడ్డి, నాగినేనిప్రోలు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

శిథిలావస్థలో 'అంగన్‌వాడీ'

బిక్కుబిక్కుమంటున్న చిన్నారులు • పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

అశ్వాపురం: గొందిగూడెం–1 అంగన్‌వాడీ కేంద్రం భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించడంతో భవనం పైకప్పు పెచ్చులు ఊడి కింద పడుతోంది. ప్రతిరోజు స్లాబ్ పెచ్చులు కూలి పడుతుండటంతో వాటిని శుభ్రం చేసుకొని కేంద్రం నిర్వహిస్తున్నారు. దీంతో కేంద్రానికి వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, అంగన్‌వాడీ టీచర్, ఆయా బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు అంగన్‌వాడీ కేంద్రం జలమయమవుతోంది. అధికారులకు, ప్రజాప్రతినిధులు విన్నవించినా పట్టించుకోవడం లేదని టీచర్, స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రానికి నూతన భవనం మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.


శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు



పెచ్చులు ఊడిపోతున్న పైకప్పు

పెచ్చులు ఊడి పడుతున్నాయి...



అంగన్‌వాడీ కేంద్రం భవనం శిథిలావస్థకు చేరింది. వర్షాలకు బిల్డింగ్ తడిసి స్లాబ్ పైకప్పు పెచ్చులుగా కూలిపోతోంది. కేంద్రానికి రావాలంటే భయంగా ఉంది. వర్షానికి భవనం మొత్తం కురుస్తోంది. అధికారులు స్పందించి కొత్త భవనం నిర్మించాలి.
– కొర్సా ప్రమీల, బాలింత, గొందిగూడెం2

ఎవరూ పట్టించుకోవడం లేదు..



అంగన్‌వాడీ భవనం 25 సంవత్సరాల క్రితం నిర్మించారు. పాడై పోయింది. కూలుతోంది. అద్దె భవనాలు దొరకడం లేదు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఏదైనా ప్రమాదం జరుగుతుందేమో అని భయంగా ఉంది. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. – ఈ.కళ్యాణి, అంగన్‌వాడీ టీచర్, గొందిగూడెం2

న్యూస్‌బాక్స్

దీక్షలను జయప్రదం చేయండి

పినపాక: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధాన సాధన కోసం సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవు దీక్షను జయప్రదం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఏ కమిటీ బుధవారం పిలుపునిచ్చారు. ప్రతి సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎస్ మండల కమిటీ సభ్యులు పరమయ్య, ప్రసాద్, రాంచందర్, రవి, కిరణ్, జమ్మీలాల్, తావుర్యా తదితరులు పాల్గొన్నారు.

వైద్యానికి వితరణ

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం గ్రామానికి చెందిన ఓ నిరుపేద మహిళ వైద్య ఖర్చుల కోసం మణుగూరు మండల కమ్మ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రూ.8వేలు వితరణ అందజేశారు. సంఘం అధ్యక్షుడు కరివేద వెంకటేశ్వరరావు, పుచ్చకాల శంకర్, కోడూరి వాసు, ఉడతనేని రవి, ఏలమాలి పూర్ణచందర్‌రావు, సాయిన్ని నరేష్ పాల్గొన్నారు.

ఆందోళన వాయిదా

పినపాక: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏడూళ్లబయ్యారం పోలీస్‌స్టేషన్ ఎదుట నేడు చేపట్టాల్సిన ఆందోళన కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు. బుధవారం ఆయన పినపాకలో విలేకరులతో మాట్లాడారు. ఏడూళ్లబయ్యారం పోలీసుల తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, దీనిపై జిల్లా ఎస్పీ స్పందించారని, ఏడూళ్లబయ్యారం పోలీస్‌స్టేషన్‌లో జరుగుతున్న అక్రమ కేసులపై విచారణ జరుపుతామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు రేగా తెలిపారు. ఉన్నతాధికారులపై నమ్మకంతో ఆందోళనలు వాయిదా వేస్తున్నట్లు రేగా కాంతారావు తెలిపారు.

సీపీఎస్ రద్దుకు ఉద్యమించాలి

అశ్వాపురం: సీపీఎస్ విధానం రద్దయ్యే వరకు ఉద్యమించాలని సీపీఎస్ ఈఏ జిల్లా కార్యదర్శి బీ.వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.రాజశేఖర్ కోరారు. సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న చేపట్టనున్న సామూహిక సెలవు కార్యక్రమంలో భాగంగా మల్లెలమడుగు, మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు పాఠశాలల సీపీఎస్ ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సెప్టెంబర్ 1న ఉద్యోగులందరూ సామూహిక సెలవు పెట్టి జిల్లా కేంద్రంలో పాత పెన్షన్ సాధన దీక్షలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శులు కే.శ్రీకాంత్, ఎం.రాజులు, సీపీఎస్ ఈఏ నాయకులు బీ.ఐలయ్య, కిరణ్‌కుమార్, కొట్యా, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సామూహిక సెలవు పెడుతున్న మల్లెలమడుగు హైస్కూల్ ఉపాధ్యాయులు

కలిసికట్టుగా అభివృద్ధి సాధించాలి

మణుగూరురూరల్: బీసీల అభ్యున్నతి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కిషోర్ అన్నారు. బుధవారం మణుగూరు పూసల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను ఇతర మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందుకు అందరు ఐక్యంగా ఉండాలన్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు తన్నీరు వెంకన్న, రమేష్, మహేందర్, ఉపేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కిషోర్

గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి



మాట్లాడుతున్న రాజ్‌కుమార్

కరకగూడెం: వినాయక చవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కరకగూడెం ఎస్‌ఐ రాజ్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. విగ్రహాలను ఏర్పాటు చేయదలచిన వ్యక్తులు ముందుగా కమిటీ సభ్యుల పేర్లు తెలపాలని, ఏ ప్రాంతంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారో తెలియజేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

'శ్రీవిద్య'లో మట్టి విగ్రహాల పంపిణీ


మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న విద్యార్థులు

మణుగూరుటౌన్: రాజీవ్‌గాంధీనగర్‌లోని శ్రీవిద్య టెక్నో హైస్కూల్లో విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలను బుధవారం తయారు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ నూకారపు రమేష్, ప్రిన్సిపాల్ ఎన్.సాంబశివారెడ్డికి విద్యార్థులు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా నూకారపు రమేష్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించి, ప్రకృతిని కాపడడం మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ కె.వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వెండితెర



జయ జానకి నాయక : శ్రీసత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్ (బండారుగూడెం),శివం (సారపాక) బూర్గంపాడు,
ఫిదా: సీతారామ థియేటర్



ఐటీసీ పీఎస్‌పీడీలో ర్యాలీ నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు, ఐటీసీ అధికారులు

మట్టి గణపతికి జై...

బూర్గంపాడు: 'మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదామని' ఐటీసీ పీఎస్‌పీడీలో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఐటీసీ అనుబంధ రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్రా, రోటరాక్ట్‌క్లబ్, కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్రా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభోద్ కుమార్ పాత్ర, కే రాంబాబు, ఐటీసీ ఉన్నతాధికారులు పీబీ నిరంజన్, జే ప్రకాశ్, మరడాన శ్రీనివాస్, నాగరాజు, ఉమామహేశ్వరరెడ్డి,మురళీమోహన్, సోమారెడ్డి, రోటరాక్ట్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కే వెంకటేష్, కిషోర్, ఖాదర్, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

అశ్వాపురం: ఆనందాపురం గ్రామానికి చెందిన విద్యార్థి అద్దంకి శ్రీకాంత్‌కు సెర్ప్, సింగరేణి ఉద్యోగులు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. శ్రీకాంత్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో నిరుపేద కుటుంబం కావడంతో సీతారాంపురం గ్రామానికి సెర్ప్ ఉద్యోగి బచ్చలకూరి ప్రసాద్, సింగరేణి ఉద్యోగి బచ్చలకూరి రమేష్ అతని వైద్య ఖర్చులకు రూ.4వేలు ఆర్థిక సాయం అందజేశారు.

అందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపాడు:

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. తహసీల్‌లో బుధవారం జరిగిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేదలు తమ ఆడపిల్లల వివాహాలు చేసేందుకు పడుతున్న ఇబ్బందులు గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా 18మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు, ఎంపీపీ కైపు రోశిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సూరపాక విజయనిర్మల, సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, ఎంఈఓ కే.వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు పుట్టి కుమారి, బానోతు సరోజ, అరియం శ్రీలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ భరణిబాబు, ఆర్ఐ రాంబాబు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

టీబీజీకేఎస్ నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు: మణుగూరు ఏరియా సింగరేణి కొండాపురం భూగర్భగని టీబీజీకేఎస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మైన్ సేఫ్టీ కమిటీ, ఆర్గనైజింగ్ కమిటీలను ఎన్నుకున్నట్లు సంఘం వైస్ ప్రెసిడెంట్ సామా శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే సింగరేణి ఎన్నికల దృష్ట్యా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. ఈ సేఫ్టీ కమిటీలో 15మంది సభ్యులు ఉంటారన్నారు. మణుగూరు ఏరియాలోని అన్ని గనులలో నూతన కమిటీలను ఏర్పరచి గుర్తింపు సంఘం ఎన్నికలలో టీబీజీకేఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కొండాపురం నూతన కార్యవర్గ పిట్ సెక్రటరీగా వి.విద్యాసాగర్, జి.రామారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎ.మధుకుమార్, నాగెళ్లి, ఎ.ప్రతాప్‌రెడ్డిలతో పాటు మరో పదిమంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం నూతన కమిటీ కార్యవర్గ పత్రాలను గని మేనేజర్ కృష్ణప్రసాద్‌కు అందజేశారు.

లాభాల్లో 30శాతం కార్మికులకు చెల్లించాలి

మణుగూరు: సింగరేణి 2016–17 సంవత్సరానికి ఆర్జించిన వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు లాభాల్లో 30 శాతం వాటా చెల్లించాలని సీటీయూ కేంద్రకమిటీ సభ్యులు నామా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఓసీ–4 సింగరేణి అధికారులకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి లాభాల లెక్కలు పారదర్శకంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి రాంగోపాల్, నాయకులు వీరస్వామి, సున్నం నాగేశ్వరరావు, పుల్లారావు, నజీర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

కందకాల తవ్వకాన్ని అడ్డుకున్న గిరిజనులు

బూర్గంపాడు: ముసలిమడుగు పరిసరాల్లో అటవీఅధికారులు చేపట్టిన కందకాల తవ్వకాన్ని బుధవారం స్థానిక గిరిజనులు అడ్డుకున్నారు. ఏళ్ల తరబడి సాగుచేసుకుంటున్న భూములను లాక్కునేందుకే అటవీఅధికారులు కందకాలు తవ్వి హద్దులు నిర్ణయిస్తున్నారని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు ఆపకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని గిరిజన రైతులు హెచ్చరించారు. అటవీఅధికారుల తీరును స్థానిక గిరిజన నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అటవీఅధికారుల చర్యలను తాత్కాలికంగా విరమించాలని సూచించారు. దీంతో కందకాల తవ్వకం తాత్కాలికంగా నిలిచిపోయింది. దీనిపై స్థానిక డీఆర్ఓ సురేష్‌ను వివరణ కోరగా... రెవెన్యూ, అటవీభూముల మధ్య సరిహద్దులు నిర్ణయించేందుకు కందకాలు తవ్వుతున్నామన్నారు. ఫారెస్ట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటున్నామన్నారు.



అడ్డుకున్న ముసలిమడుగు గ్రామస్తులు

Zone Guide

రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

బూర్గంపాడు: క్రిస్టియన్ మైనార్టీల స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందని, దీనికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ తెలిపారు. బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో మండలానికి ప్రభుత్వం మూడు యూనిట్లు మంజూరు చేసిందని తెలిపారు. అర్హులు మండల పరిషత్ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



సింగరేణి వృత్తి శిక్షణ కోర్సులు ప్రారంభం

మణుగూరు: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులను ప్రారంభించినట్లు ఏరియా అధికార ప్రతినిధి రావు సీతారాం తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహిళల అభివృద్ధి కోసం సింగరేణి యాజమాన్యం అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగానే సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో పీవీకాలనీ సీఈఆర్‌క్లబ్ నందు టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాబ్రిక్స్ వంటి కోర్సుల్లో శిక్షణను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షురాలు జి.మారాణి, వెల్ఫేర్ ఆఫీసర్ సింగ్ శ్రీనివాస్, జాన్‌వెస్లీ, సీతారాం, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

సమ్మె విరమించిన తపాలా సిబ్బంది

అశ్వాపురం: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా గ్రామీణ తపాలా సేవకులు ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ అసోసియేషన్ (ఏఐజీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి నిరవధిక సమ్మె చేపట్టారు. గత ఎనిమిది రోజులుగా జీడీఎస్ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. సమ్మెతో పోస్టల్ సేవలు నిలిచిపోయాయి. మంగళవారం ఏఐజీడీఎస్‌యూ సంఘం నాయకులకు, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు జరిగిన చర్చలు సఫలమై ప్రభుత్వం జీడీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామీణ తపాలా సేవకులు బుధవారం సమ్మె విరమించి విధుల్లో చేరారు. బుధవారం పోస్టల్ సేవలు కొనసాగాయి.

'ఇందిరమ్మ' బిల్లులు చెల్లించాలి

మణుగూరుటౌన్: పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ డిమాండ్ చేశారు. లబ్ధిదారులు అప్పులు చేసి సగం మొండి గోడలతో నిర్మాణాలు పూర్తికాక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని చెప్పి మూడు సంవత్సరములు కావస్తున్నా.. నేటికీ బిల్లులు చెల్లించడంలో విఫలమైందన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని లేదంటే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.





సింగరేణి ఇల్లెందు ఏరియా 21 ఇన్‌క్లైన్ భూగర్భ గనికి వెళ్లే రహదారి.. ఇటీవలి వర్షాలకు ఇలా మారింది.

పంపినవారు: సంతోష్, కార్మికుడు, ఇల్లెందు ఏరియా.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705348031

మొట్లగూడెం చెరువు కింద నాట్లు



నిండిన మొట్లగూడెం చెరువు



వానమ్మా... వందనం..!

ఇల్లెందు:

మండలంలో ఇటీవల కురిసిన వర్షాలతో రైతన్నలు ఆనందంతో ఉన్నారు. 'వానమ్మా.. వందన'మంటూ ఆకాశానికేసి చూస్తూ రెండు చేతులతో నమస్కరిస్తున్నారు. ఈ వర్షాలతో చెరువులు నిండాయి. పంట లు ప్రాణం పోసు కున్నాయి. మొక్కజొన్న, పత్తి, నువ్వు, కంది, మిర్చి, కూరగాయల సాగుకు ఈ వర్షాలతో మేలు జరిగింది. ఈ వర్షాలు పడడానికి 15 రోజుల ముందు వరకు రైతులు ఆందోళనతో గడిపారు. పంటలను రక్షిం చుకునేందుకు ఇంజన్లతో బావుల నుంచి నీటిని తోడేందుకు ప్రయత్నించారు. కాస్త ఆలస్యంగానైనా వర్షాలు పడడంతో పంటలకు ప్రయోజనం చేకూరింది. ఇల్లెందు సబ్ డివిజన్‌లో మొక్కజొన్న సాగు అధికంగా ఉంది. ఇల్లెందు సబ్ డివిజన్‌లోని రైతులు ఈసారి మొక్కజొన్న, పత్తి సాగుపై దృష్టి సారించారు. ఇల్లెందు, టేకులపల్లి మండలాల్లో వరి 818 హెక్టార్లు, మొక్కజొన్న 3089 హెక్టార్లు, పత్తి 9491 హెక్టార్లు, పెసర 45 హెక్టార్లు, కంది 220 హెక్టార్లు, మిర్చి 276 హెక్టార్లలో సాగవుతోంది. ఇల్లెందు మండలంలోగల 36 చెరువులు, కుంటల కింద 3000 ఎకరాల పంట సాగవుతోంది. వాగులు, మడుగులు, బోర్ల కింద 2,500 విద్యుత్ కనెక్షన్లున్నాయి. చల్ల సముద్రం చెరువు మినహా మండలంలోని చెరువులు, కుంటల్లోకి నీరు చేరింది.

మండలం	వరి	మొక్కజొన్న	పత్తి	పెసర	కంది	మిర్చి
ఇల్లెందు	225	2425	2023	28	55	20
టేకులపలి	593	664	7468	17	165	256
మొత్తం	818	3089	9491	45	220	276



మాణిక్యారంలో మొక్కజొన్న పంట



లలితాపురం వద్ద నువ్వుల పంట



రాఘుబోయినగూడెంలో పత్తి పంట

న్యూస్‌బాక్స్

ఎస్సీ రుణ యూనిట్లలో మార్పులకు అవకాశం

ఇల్లెందు: మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ కార్పొరేషన్ రుణ యూనిట్ల దరఖాస్తు దారులు మార్పులు, చేర్పులు చేసుకునేందుకు అవకాశముందని కమిషనర్ రవిబాబు ఒక ప్రకటనలో తెలి పారు. ఆయా బ్యాంకుల లక్ష్యం, అందిన దరఖాస్తుల వివరాలను వెల్లడించారు.

బ్యాంక్	లక్ష్యం	దరఖాస్తులు
ఆంధ్రాబ్యాంక్	21	44
డీసీసీబీ	20	39
ఏపీజీవీబీ(న్యూ)	21	14
ఏపీజీవీబీ(జేసీ)	19	12
ఎస్‌బీఐ	18	92
	99	201

దిండిగల రాజేందర్‌కు సన్మానం



దిండిగలను సన్మానిస్తున్న షకీనా

ఇల్లెందు: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్‌ను ఆయన స్వగృహంలో జిల్లా ము స్లిం మైనార్టీ దూదేకుల సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు ఎస్‌కె.షకీనా పూలమాలలు, శాలువాతో సత్కరించారు. సంఘం నాయకులు రజియా సుల్తానా, లాల్ సాహెబ్, హుస్సేన్‌బీ, రంజాన్‌బీ పాల్గొన్నారు.

రోగులకు పాలు, పండ్లు పంపిణీ

ఇల్లెందుఅర్బన్: సింగరేణి ఇల్లెందు ఏరియా 21 ఇన్‌క్లైన్ భూగర్భ గనిలో ఐదేళ్ల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందిన పెరుగు కోటేశ్వరరావు జ్ఞాపకార్థంగా కుటుంబీకులు బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కోటేశ్వరరావు సతీమణి పద్మ, బంధువులు రవీంద్ర, రాజ్యలక్ష్మి, భాస్కర్, రజిత, ఉమాశంకర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.


రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

ఇల్లెందు: వర్షాకాల సీజన్‌లో గ్రామాల్లో దోమకాటుతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎం మండల కమిటీ సమావేశం బుధవారం స్థానిక కార్యాలయంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ఇల్లెందు ఆస్పత్రిని 100 పడకలుగా అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. పల్లెల్లో పారిశుద్ధ్యం లోపించిందని, వీధి లైట్లు సరిగ్గా లేవని, డ్రెయిన్లు శుభ్రపరచడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికి సీపీఎం ఆందోళన చేపడుతుందన్నారు. సమావేశంలో జిల్లా నాయకుడు డి.యాకయ్య, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, నాయకులు ఎంసారయ్య, జైబున్నీసా, శ్రీనివాస్, సర్వయ్య, వజ్జ సురేష్, వెంకన్న, పద్మ, రాందాస్, శ్రీను, ముత్యాలు, శంకర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాసాని ఐలయ్య

పట్టపగలు వెలుగులు ఆగిపోయాయి..!





మరమ్మతులకు ముందు అలా.., తరువాత ఇలా...



మరమ్మతులు చేయిస్తున్న కార్యదర్శి మహేష్

ఇల్లెందుఅర్బన్:

మండలంలోని 21 పిట్ ఏరియాలో, ఇతర బస్తీల్లోని వీధి లైట్లు పట్టపగలే వెలుగడం మానేశాయి. ఇవి పట్టపగలు కూడా వెలుగుతుండం, విద్యుత్ వృధా అవడంపై 'సాక్షి'లో ఈ నెల 21, 23 తేదీల్లో ప్రచురితమైన కథనాలకు పంచాయతీ కార్యదర్శి మహేష్ స్పందించారు. ఈ లైట్లకు ఆన్–ఆఫ్ స్విచ్ బోర్డుల ఏర్పాటు పనులను బుధవారం మొదలుపెట్టారు.

సాక్షి ఎఫెక్ట్..

లోకల్ వాయిస్

క్రీడాసామగ్రి ఇవ్వాలి



సింగరేణి యాజమాన్యం గత రెండేళ్లుగా క్రీడాకారులకు క్రీడాసామగ్రి/పరికరాలు, యూనిఫామ్ఇవ్వడం లేదు. ఈ విషయాన్ని యూనియన్ నాయకులకు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేదు. నాలుగైదు నెలల్లో సింగరేణిలో క్రీడాపోటీలు ప్రారంభమవుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకోనైనా క్రీడాపరికరాలు, యూనిఫాం ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరుతున్నాం.

– బాలాజీ,
కోల్ ఇండియా క్రీడాకారుడు,
ఇల్లెందు ఏరియా.

మట్టి వినాయకుడే మేలు



ఇల్లెందులోని మండప నిర్వాహకులు మట్టి వినాయకులను నెలకొల్పి పర్యావరణాన్ని కాపాడాలి. రంగు రంగుల విగ్రహాలతో నీరు, వాతావరణం కలుషితమవుతుంది.

– కొక్కు వెంకటేశ్వర్లు,
ఇల్లెందు.



వెండితెర



తెలుగు

నేనే రాజు నేనే మంత్రి : శ్రీ సీతారామ 70 ఎం. ఎం. ఏ/సి (ఇల్లెందు 90596 02828), 11.00, 2.00, 6.00, 9.00.

లై : కళాంజలి 70ఎం.ఎం. ఏ/సి (ఇల్లెందు 98850 61620) 11.00, 2.00, 6.00, 9.00.

జయ జానిక నాయక: లలిత్ కళామందిర్ 70 ఎంఎం. (ఇల్లెందు) 11.00, 2.00, 6.00. 9.00.



బోడ బజారు.. జనం బేజారు

టేకులపల్లి: స్థానిక బోడ బజారులోని రోడ్లు ఇలా తయారయ్యాయి. ఇక్కడున్న నాలుగు వీధులు కూడా ఇలాగే ఉన్నాయి. ఈ రోడ్లపై ఎలా నడవాలి? వాహనాలతో ఎలా వెళ్లాలి?

టేకులపల్లిలో భారీ వర్షం



ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద..



ప్రధాన రహదారి దుస్థితి

టేకులపల్లి: మండలంలో బుధవారం భారీ వర్షం పడింది. వీధులన్నీ జలమయమయ్యాయి. ప్రధాన రహదారి వెంబడి వరద నీరు ఆగడంతో జనం ఇబ్బందులపాలయ్యారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం రోడ్డు, కార్యాలయం వద్ద వరద నీరు చేరింది. ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల ఆవరణ... చిన్నపాటి చెరువుగా మారాయి.

ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ముందుండాలి

టేకులపల్లి: విద్యార్థులు పట్టుదల, అంకిత భావంతో చదివి ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో అందరికంటే ముందుండాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ ఎ.రామకృష్ణ కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రిన్సిపాల్ కల్పన అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిథిగా రామకృష్ణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టడమే లక్ష్యంగా ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. రాబోయే కాలంలో రైల్వే, బ్యాంకింగ్, టూరిజం వంటి రంగాల్లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. వాటిని అందిపుచ్చుకునేలా సిద్ధం కావాలన్నారు. కొత్తగూడెం డిగ్రీ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ.భారతి, తాను గతంలో ప్రకటించినట్టుగా ఈ కాలేజీ టాపర్ నవీన్, తెలుగు టాపర్ స్వరూపకు వెయ్యి రూపాయలు చొప్పున నగదు పారితోషికం ప్రదానం చేశారు. బాలబాలికల ఆటపాటలు, నృత్యాలతో ఆకట్టుకున్నాయి.

ఈ వేడుకలో అధ్యాపకులు జేవీ రామకృష్ణ, ఎం.ఖాసీం, శ్రీకాంత్, వేణు, ముంతాజ్, యాకూబ్, శ్రీనివాస్, వీరన్న, స్వర్ణలత, రవి, లక్ష్మి పాల్గొన్నారు.

'సింగరేణి ఎన్నికల్లో గెలిపించాలి'

ఇల్లెందుఅర్బన్: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్యాగరాజన్ కోరారు. బుధవారం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. టీబీజీకెఎస్ గుర్తింపు సంఘంగా గెలిచిన కార్మికులకు చేసిందేమీ లేదని విమర్శించారు. తెలంగాణ సెంటిమెంట్‌తో గెలిచిన టీబీజీకేఎస్ ..సింగరేణిలో కార్మికుల హక్కులను సాధించడంలో విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు మహబూబ్, చిన్న, ప్రసాద్, జాని, సుదర్శన్‌కోరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఇల్లెందు: ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, విద్యారంగంలో నెలకొన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాళంగి హరికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇల్లెందులో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కళాశాలలు, పాఠశాలలు, హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించటంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నాయకులు శ్రావణి, సంజయ్, వివేక్, నాశిక్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుచేయాలి

ఇల్లెందు: ఐటీడీఏ ఉపాధ్యాయులకు ఏకృకృత సర్వీసు రూల్స్ అమలు చేయాలని ఏటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్సం అంజయ్య,కుంజ కృష్ణ కోరారు. బుధవారం ఇల్లెందులో ఏటీఎఫ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. జీఓ ఎంస్ నెంబర్ 03 ప్రకారం పదోన్నతులు కల్పించాలని కోరారు. నాయకులు చాపల రమేష్‌బాబు, మోహన్‌రావు, కృష్ణార్జున్‌రావు, ఈసాల రాంబాబు, కల్తి భాస్కర్, బొల్లి అంజయ్య పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు వాటా ఇవ్వాలి

ఇల్లెందుఅర్బన్: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా సంస్థకు వచ్చిన లాభాల్లో వాటా ఇవ్వాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సీతారామయ్య డిమాండ్ చేశారు. గురువారం ఇఫ్టూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలన్నారు.

పాత పింఛన్ విధానం అమలుచేయాలి

ఇల్లెందు: నూతన పింఛన్ విధానం రద్దు చేసి, పాత పింఛన్ విధానం అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. బుధవారం ఇల్లెందులో ఎంఈఓ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను నాయకులు పూర్ణచందర్‌రావు, జయరాజు, వెంకన్న ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. నూతన పింఛన్ విధానంతో అనేక మంది ఉద్యోగులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు శ్రీనివాసరావు, నాగు పాల్గొన్నారు.

సమగ్ర చట్టం చేయాలి

టేకులపల్లి: హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ఇఫ్టూ జిల్లా నాయకుడు మోతుకూరి మల్లికార్జున్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీలు బుధవారం ఇక్కడ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్‌కు వినతిపత్రమిచ్చారు. ఆయన మాట్లాడుతూ.. హమాలీలకు సమగ్ర చట్టం చేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, చట్ట పరమైన హక్కులు కల్పించాలని, కోరారు. నాయకులు బానోతు ఊక్లా, హర్జ్య, రాంసింగ్, మంచా, శంకర్, దళ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కేఓసీని సందర్శించిన సింగరేణి డైరెక్టర్

టేకులపల్లి: కోయగూడెం ఓపెన్‌కాస్టును సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) చంద్రశేఖర్ బుధవారం సందర్శించారు. పిట్1లో జరుగుతున్న ఓబీ పనులను పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రీ వేబిన్ వద్ద జరుగుతున్న పనులు చూసి సెప్టెంబర్ 15లోపు పూర్తి చేయాలని, అవసరమైతే మూడు షిఫ్టుల్లో పని చేయాలని తెలిపారు. రక్షణతో కూడిన పనులు నిర్వహించాలని సూచించారు. ఇల్లెందు జీఎం లక్ష్మీనారాయణ, కేఓసీ పీవో వేణుగోపాల్, మేనేజర్ వి.కృష్ణయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్ పాల్గొన్నారు.

Zone Guide

నేడు జీఎం పాదయాత్ర

ఇల్లెందుఅర్బన్: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని 24 కాలనీలో గురువారం జీఎం పాదయాత్ర ఉంటుందని పర్సనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికులు, వారి కుటుంబీకులు తమ సమస్యలను జీఎం దృష్టికి తేవాలని కోరారు. ఉదయం 9.00 గంటలకు పాదయాత్ర మొదలవుతుందని పేర్కొన్నారు.

29, 30 తేదీల్లో మున్సిపల్ కార్మికుల టోకెన్ సమ్మె

ఇల్లెందు: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించటంతో పాలకవర్గం జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 29,30 తేదీల్లో టోకెన్ సమ్మె నిర్వహించనున్నట్లు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ ప్రకటించింది. బుధవారం మున్సిపల్ ఆర్ఐ ఎలయ్యకు టోకెన్ సమ్మె నోటీస్ ఇచ్చింది. జేఏసీ నాయకులు యాకుబ్‌షావళీ, దేవరకొండ శంకర్, టి.కృష్ణ మాట్లాడుతూ.. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు అమలుచేస్తున్న వేతనాలను మున్సిపల్ కార్మికులకు అమలు చేయాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో జాప్యం చేస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సారంగపాణి, బంధం నాగయ్య, రాంచందర్ పాల్గొన్నారు.

ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించాలని వినతిపత్రం



ఇల్లెందురూరల్: మండలంలోని సుదిమళ్ల, చల్లసముద్రం, కొమరారం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతూ వైఎస్ఆర్‌సీపీ నాయకులు బుధవారం మండలపరిషత్ అధికారి కనకదుర్గకు వినతిపత్రమిచ్చారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. మండల అధ్యక్షుడు ఈసం వెంకటరమణ, నాయకులు రంజిత్, రాములు, పట్టణ అధ్యక్షుడు కాళీచరణ్ అశోక్, నాయకులు రమేష్, సంపత్ పాల్గొన్నారు.

అవినీతిపై నివేదిక ఇవ్వాలి

ఇల్లెందుఅర్బన్: సింగరేణి ఇల్లెందు ఏరియాలో 21 ఇన్‌క్లైన్ క్రెడిట్ సొసైటీలో అవినీతిపై జరిపిన విచారణ, తీసుకున్న చర్యలతో కూడిన నివేదిక కాపీని తమకు ఇవ్వాలని కోరుతూ ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణకు గురువారం హెచ్ఎంఎస్ ఇల్లెందు డివిజన్ ఉపాధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. క్రెడిట్ సొసైటీలో ఏం జరుగుతున్నదో తెలుసుకోవాల్సిన హక్కు సభ్యులకు ఉన్నదని, తెలియజెప్పాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉందని అన్నారు. తమకు నివేదిక ఇవ్వాలని కోరారు.